IN MEDIA PUBLICATION PVT LTD
MV NEWS

@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512

శనివారం
03 అక్టోబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

సంపుటి : 02
సంచిక :91
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |

# తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు



- మండే ఎండల వేళ ఐఎండి గుడ్‌న్యూస్
- కేరళలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు
- అక్టోబర్ 4- 6 మధ్య భారీ వర్షాలకు అవకాశం
- తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటకలోనూ వానలు
- ఏపీ, రాయలసీమలో బలమైన ఈదురుగాలుల హెచ్చరిక

## డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా

# సెంట్రల్ కిచెన్లు



- ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరేకృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ సీఎం సమక్షంలో ఒప్పందం
- దీనిలో భారంగా రూ. 9 కోట్ల విరాళాన్ని అందజేశాయి.
- కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంస్థల సాయం
- క్యాలరీలను లెక్కించడానికి యాప్ వినియోగించాలి

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్లను డిసెంబరు 9న ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నవంబర్ 30 నాటికి కిచెన్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరేకృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు సీఎం సమక్షంలో ఒప్పందం చేసుకున్నాయి. నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లో కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు ఈ సంస్థలు సహకారం అందించనున్నాయి. జున్నా సోలార్ సిస్టమ్స్ సంస్థ నాగర్‌కర్నూల్‌లో కిచెన్ కోసం రూ.5.17 కోట్ల చెక్కు ఇచ్చింది. వికారాబాద్‌లో సెంట్రలైజ్డ్ కిచెన్ కోసం చైన్ ల్యాబ్స్ - మిగతా 11లో

## వివక్ష లేని సమాజ నిర్మాణమే

# ప్రభుత్వ లక్ష్యం

- గాంధీకి వ్యతిరేకంగా ఉన్న గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి
- గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి
- గాడ్సే భావజాలాన్ని ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపు
- గాంధీ ఆశయాల స్ఫూర్తితోనే తమ ప్రజా ప్రభుత్వం పాలన
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు



హైదరాబాద్

గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గాడ్సే భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన గాంధీజీ ఆశయాలు సదా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా - మిగతా 11లో



# జాతిపితకు ఘన నివాళి

- మహాత్మా గాంధీకి ప్రధాని మోదీ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి నివాళి
- రాజ్‌ఘాట్‌లో బాపూజీకి అంజలి ఘటించిన ప్రధాని మోదీ
- నివాళులర్పించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓం బిర్లా
- విజయ్‌ఘాట్‌లో శాస్త్రికి నివాళు లర్పించిన ప్రధాని, ప్రముఖులు

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే

- కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్
- ముంబయి శివాజీ పార్క్‌లో భారీ నిరసన
- ముంబయి శివాజీ పార్క్ కేంద్రంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- బీజేపీకి వ్యతిరేకంగా ముంబైలోనే జెన్ నెక్స్ట్ ముంబై బృందం కూడా ఆందోళనలు



## ప్రజా పాలనకు గాంధీజీ

# ఆశయాలే కీలకం

- మహాత్ముడికి గవర్నర్, సీఎం నివాళులు
- గాంధీ మహాత్ముడి జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బాపూఘాట్‌లో ఆయన సమాధికి గవర్నర్, సీఎం నివాళులు
- గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు.
- సత్యం, అహింస, స్వావలంభన, గ్రామ స్వరాజ్యం, సామాజిక సమానత్వం గాంధీ ఆశయాలకు పునాదులు
- గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో శాంతి, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం



హైదరాబాద్

గాంధీ మహాత్ముడి జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ వద్ద ఆయన సమాధికి గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. వారితో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు కూడా బాపూజీకి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీఎం అహింసనే ఆయుధంగా మలచి స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ మానవాళికి సత్యం, శాంతి, మానవత్వం నేర్పిన మహనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్ర ప్రదర్శనను గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి తిలకించారు. అనంతరం డిజిటల్ మ్యూజియాన్ని గవర్నర్‌తో కలిసి ప్రారంభించారు. ఆ తర్వాత సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్? గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. సత్యం, అహింస, స్వావలంభన, గ్రామ స్వరాజ్యం, సామాజిక సమానత్వం గాంధీ ఆశయాలకు పునాదులని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో - మిగతా 11లో



# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- 'సర్'లో తొలగించిన అర్హులను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు
- దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా విపక్షాలు నిరసనలు
- దీంతో కీలక ప్రకటన చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- సర్ ప్రక్రియలో తొలగించిన అర్హులైన ఓటర్లను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీ

## నామమాత్రంగానే

# స్పందన

- కొత్త ఓటర్ల నమోదుకు 4.43 లక్షల దరఖాస్తులే
- సమయం దగ్గర పడుతున్నా పట్టింపు కరవు
- రాష్ట్రంలో సర్ ప్రక్రియలో భాగంగా మొత్తం 73.39 లక్షల ఓట్లను తొలగించారు
- వీరంతా ఫారం–6 ద్వారా పెద్ద మొత్తంలో రిజిస్టర్ చేసుకుంటారని అధికారులు భావించినా ఇప్పటికీ 4.43 లక్షల మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.



హైదరాబాద్

ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)లో ఫిర్యాదులు, అభ్యంతరాలకు గడువు దగ్గర పడుతున్నా ప్రజల నుంచి స్పందన నామమాత్రంగానే కనిపిస్తోంది. వీటిలో ముఖ్యంగా కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం–6కు పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయని రాష్ట్ర ఎన్నికల అధికారులు అంచనాలు వేసినా, అవన్నీ తారుమారయ్యాయి. తెలంగాణలో సర్ సర్వేలో - మిగతా 11లో

# సంపాదకీయం

## కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్

అమెరికా వెళ్లాలి.. డాలర్ డ్రీమ్స్ నెరవేర్చుకోవాలి' అని భారత్‌లోని సగటు యువతలో చాలామంది ఆశపడుతూ ఉంటారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ అక్కడి విదేశీ విద్యార్థులు, యువత ఆశలపై నీళ్లు చల్లడం ప్రారంభించారు. ఒకప్పుడు ఇంజినీరింగ్ పూర్తయిందంటే అమెరికాలో ఓఎస్.. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం. ఇదే లక్ష్యంగా వేలాది మంది విద్యార్థులు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. అమెరికా వీసా నిబంధనల్లో మార్పులు, అక్కడి ఉద్యోగ మార్కెట్‌లో అనిశ్చితి, విదేశీ విద్యపై పెరుగుతున్న ఖర్చులు.. ఇవన్నీ విద్యార్థులను మరోసారి ఆలోచించేలా చేస్తున్నాయి. ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కొంతకాలంగా కనిపిస్తున్న కొత్త ట్రెండ్ ఇదే. గతంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌ను ఒక ఆప్షన్‌గా మాత్రమే చూసిన విద్యార్థులు.. ఇప్పుడు దానినే మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికాలో ఓఎస్ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి వెళ్లడం కంటే.. స్వదేశంలోనే ఉద్యోగం సంపాదించి రెండుమూడేళ్లు అనుభవం పొందితే ఎలా ఉంటుందనే ఆలోచన పెరుగుతోంది. ముఖ్యంగా కుటుంబంపై భారీ ఆర్థిక భారం పడకుండా ఉండటం, ఉద్యోగ భద్రత ఉండటం విద్యార్థులను క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వైపు మళ్లిస్తోంది. ఈ మార్పు విద్యార్థుల ఆలోచనల్లోనే కాదు.. ఇంజినీరింగ్ కాలేజీల్లోనూ కనిపిస్తోంది. గతంలో చివరి ఏడాదిలో ప్లేస్‌మెంట్ కోసం సిద్ధమయ్యే విద్యార్థులు.. ఇప్పుడు రెండో సంవత్సరం నుంచే కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై దృష్టి పెడుతున్నారు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు ముందుగానే రిజిస్టర్ చేసుకుంటున్నారు. విదేశీ విద్యకు వెళ్లే ముందు ఉద్యోగం దొరికితే.. ఆ తర్వాత పరిస్థితులను బట్టి తదుపరి నిర్ణయం తీసుకోవచ్చని భావిస్తున్నారు. కానీ ఇక్కడా సవాళ్లు తప్పడం లేదు! విద్యార్థులు క్యాంపస్ ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నప్పటికీ.. రిక్రూట్‌మెంట్ మార్కెట్ మాత్రం అంత ఆశాజనకంగా కనిపించడం లేదు. గత మూడేళ్లలో అనేక కాలేజీల్లో క్యాంపస్‌కు వచ్చే కంపెనీల సంఖ్య తగ్గినట్లు విద్యాసంస్థలు చెబుతున్నాయి. ఒకప్పుడు కొన్ని కాలేజీలకు 50 నుంచి 80 వరకు కంపెనీలు వచ్చేవని, ప్రస్తుతం కొన్ని చోట్ల ఆ సంఖ్య 20 నుంచి 30కి పడిపోయిందని చెబుతున్నారు. దీంతో ఉద్యోగం కావాలనే డిమాండ్ పెరుగుతున్న సమయంలో.. ఉద్యోగ అవకాశాల సంఖ్య మాత్రం తగ్గడం విద్యార్థులకు మరో సవాలుగా మారుతోంది. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మరో సమస్య కూడా విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని కంపెనీలు విద్యార్థులను ఎంపిక చేసి ఆఫర్ లెటర్లు ఇచ్చినప్పటికీ.. వెంటనే ఉద్యోగంలోకి తీసుకోకుండా నెలల తరబడి జాయినింగ్‌ను వాయిదా వేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి. దీంతో ఉద్యోగం వచ్చిందనే సంతోషం ఉన్నా.. వాస్తవంగా ఎప్పుడు పని ప్రారంభిస్తామనే అనిశ్చితి విద్యార్థులను వెంటాడుతోంది. కొన్ని ప్రముఖ విద్యాసంస్థల్లోనూ ఇలాంటి ఆలస్యాలపై కంపెనీలకు సంబంధించి చర్యలు తీసుకున్న సందర్భాలు ఉండటం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. అయితే విద్యార్థులు పూర్తిగా అమెరికా కలను వదులుకున్నారని చెప్పలేం. విదేశాల్లో చదువుకోవాలనే ఆసక్తి ఇంకా ఉంది. కానీ 'ముందు ఉద్యోగం.. తర్వాత విదేశీ ప్రయాణం' అనే వ్యూహం మాత్రం బలపడుతోంది. ఇండియాలో రెండుమూడేళ్లు పనిచేసి అనుభవం సంపాదించిన తర్వాత అమెరికా లేదా ఇతర దేశాలకు వెళ్లాలని కొందరు విద్యార్థులు భావిస్తున్నారు. ప్రారంభంలో జీతం తక్కువగా ఉన్నా.. చేతిలో ఉద్యోగం, అనుభవం ఉండటం వల్ల భవిష్యత్ నిర్ణయాలు తీసుకోవడం సులభమవుతుందని వారు భావిస్తున్నారు. ఒకప్పుడు విదేశీ విద్య అంటే అధిక జీతం, అమెరికా ఉద్యోగం, సెటిల్‌మెంట్ అనే కల కనిపించేది. ఇప్పుడు విద్యార్థులు రిస్క్, ఖర్చు, వీసా, ఉద్యోగ భద్రత వంటి అంశాలను కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు. అందుకే అమెరికా వెళ్లడమే కెరీర్ విజయానికి ఏకైక మార్గం కాదనే భావన బలపడుతోంది. స్వదేశంలోనే మొదటి ఉద్యోగం సంపాదించి.. నైపుణ్యాలు పెంచుకుని.. అనుభవంతో తర్వాత విదేశీ అవకాశాలను పరిశీలించడం కొత్త కెరీర్ వ్యూహంగా మారుతున్నట్లు కనిపిస్తోంది. హెచ్-1బీ వీసా చార్జీలు అనూహ్యంగా పెంచడమే కాక, విద్యార్థి వీసాలపై వచ్చే వారిపై కఠిన నిబంధనలు విధించారు. దీంతో అక్కడ ఉంటున్న ఇండియన్స్ సహా ఇతర దేశస్థులకు ఉద్యోగ అవకాశాలు తగ్గడమే కాక, ఆ దేశానికి వచ్చే విదేశీ విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. హెచ్-1బీ వీసా కింద నియామకాలు తగ్గించి స్థానికులనే నియమించుకోవడం మెల్లిగా ప్రారంభించాయి. డాలర్ల సంపాదన లక్ష్యానికి ట్రంప్ దెబ్బకొట్టడంతో అమెరికాకు వెళ్లే భారత విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. పోనీ ఎలాగోలా వెళ్దామని దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది విద్యార్థుల వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. వీసాల తిరస్కరణ డాటాను పరిశీలిస్తే.. ప్రాంతాల వారీగా వాటిలో అసమానతలు పెరుగుతున్నాయన్న విషయం వెల్లడవుతున్నది. దీనివల్ల అమెరికాలో విద్యావకాశాలు యోగ్యత, ప్రతిభ కంటే భౌగోళిక పరిస్థితుల వల్లే ఎక్కువగా ప్రభావితమవుతున్నాయా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. అమెరికా విద్యావకాశాల విషయంలో ప్రాంతీయఅంతరం పెరుగుతున్నదని ఒక నివేదిక వెల్లడించింది. భారత దేశం సహా పాకిస్థాన్, నేపాల్, ఫిలిప్పీన్స్, కెన్యా, బ్రెజిల్, మెక్సికో, వియత్నాం, అర్జెంటీనా లాంటి గ్లోబల్ సౌత్ దేశాల నుంచి వచ్చే విద్యార్థి వీసా దరఖాస్తుదారులు, యూరప్, ఉత్తర అమెరికా నుంచి వచ్చే వారితో పోలిస్తే అధిక తిరస్కరణను ఎదుర్కొంటున్నారు. భారత స్టూడెంట్ల వీసా తిరస్కరణ ఇలా2023-36%, 2024-53%, 2025-61% 2025 ఫిబ్రవరి నాటికి అమెరికాలో 3,78,787 మంది మన విద్యార్థులు ఉండగా, 2026 ఫిబ్రవరి నాటికి ఆ సంఖ్య 3,52,644కు తగ్గిపోయింది. మొత్తంగా చూస్తే.. అమెరికా కలకు పూర్తిగా తెరపడకపోయినా, ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రాధాన్యతలు మాత్రం మారుతున్నాయి. విదేశీ విద్య కోసం భారీ రిస్క్ తీసుకోవడం కంటే.. ముందుగా క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా కెరీర్‌కు బలమైన పునాది వేసుకోవడానికే కొత్త తరం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.

## ఎల్‌నినో ప్రభావం వల్ల కురవని వర్షాలు

# వ్యవసాయ రంగానికి సవాల్

ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంపై గట్టిగానే కనబడుతోంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటి నుంచి ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. ఫలితంగా రైతుల్లో దిగులు పెరుగుతోంది. మామూలుగా అయితే ఈ సీజన్‌లో 740.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాలి. కానీ జూన్ 1 నుంచి ఇప్పటి వరకూ చూస్తే కాస్త అటు ఇటుగా 536.5 మిల్లీమీటర్లు మాత్రమే వర్షపాతం నమోదైంది. ఈ సెప్టెంబరులో మైనస్ 31 శాతం లోటు వర్షపాతం కొనసాగుతోంది.



సగటున చూస్తే రాష్ట్రవ్యాప్తంగా మైనస్ 21 శాతంపైగా లోటు వర్షపాతం కనిపిస్తుండటం కలవర పెడుతోంది. అసలు సీజన్ మొదట్లోనే నాసిరకం విత్తనాలతో ఇబ్బందులుపడ్డారు రైతులు. ఆ తరవాత సమయానికి రుణాలు అందకపోవడం, వర్షాభావ పరిస్థితులు సేద్యాన్ని ముందుకు సాగనివ్వలేదు. ఆదిలాబాద్, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగాం, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, వనపర్తి సహా మొత్తం 18 జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 9 జిల్లాల్లో మాత్రమే 100% ఆయకట్టు పూర్తై పంటలు సాగవుతున్నాయి.

### గతేడాదితో పోలిస్తే 6 శాతం సాగు తగ్గింది

మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్, ఖమ్మం వంటి ఉమ్మడి జిల్లాల్లో ఈ సీజన్‌లో ఒక ఊరిలో వర్షం కురిస్తే పక్క గ్రామంలో చినుకే పడలేదు. మరికొన్ని చోట్ల కుండపోత కురిసింది. ఈ నెలాఖరుతో ఖరీఫ్ సీజన్ ముగియనుంది. ఈ తరుణంలో ఎల్‌నినో ప్రతికూలత ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం రూ.1.32 కోట్లకు పైగా ఎకరాలుగా నిర్దేశించింది ప్రభుత్వం. కానీ వాతావరణ పరిస్థితులతో 1.24 కోటి ఎకరాలకే ఇది పరిమిత మైంది. గత ఏడాది వానాకాలంతో పోలిస్తే ఈ సీజన్‌లో 6% విస్తీర్ణం తగ్గిపోయింది. ప్రధాన ఆహార పంట వరి తీసుకుంటే సాధారణ సాగు విస్తీర్ణం 65,95,645 ఎకరాలు ఉండగా 55,89,862 ఎకరాల్లో మాత్రమే సాగవుతోంది. సానుకూల పరిస్థితులు ఈ తాజా వానా కాలంలో లేకపోవడం రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. పత్తి, మొక్కజొన్న పరిస్థితీ ఇంతే. ఇక జొన్న, సజ్జ, రాగి, కొర్ర, సామలు వంటి చిరుధాన్యాల పంటలు కాస్త ఆశాజనకంగా ఉన్నాయి. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని మే, జూన్? నుంచి చెబుతున్నాం. అయినప్పటికీ జూన్?లో వర్షాలు పడకపోయేసరికి కొందరు రైతులు విత్తనాలు వేయలేదు. మరికొందరు రిస్క్? తీసుకొని వేశారు. వర్షాలు పడక పత్తి, మొక్కజొన్న పంట సగం కూడా చేతికి రాలేదు. కొందరు మాత్రం 5 ఎకరాల్లో పంటను వేద్దామనుకుంటే వాన కురుస్తున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక ఎకరం, ఆ తర్వాత మరో ఎకరం అలా పంటలు వేశారు - అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ముల్కనూర్ కో-ఆపరేటివ్ క్రెడిట్ అండ్ మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్

### నూనెగింజల పంటల సాగు పరిస్థితి ఇలా

ఇక నూనెగింజల పంటల సాగు కూడా చాలా నిరుత్సాహంగా సాగుతోంది. వ్యవసాయ శాఖ, యూనివర్సిటీ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో ఎంత అవగాహన కల్పించినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదు. సూపర్ ఎల్‌నినో ప్రభావం పుణ్యమాని వాతావరణ సమతుల్యత తీవ్రంగా దెబ్బతింది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ఉన్న నీటి వనరులను అత్యంత జాగ్రత్తగా వాడుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఓ పంట కాలంలో కురిసే వర్షపు నీటిని సంరక్షించుకోవాలన్నది సాగు రంగ నిపుణులు చెబుతున్న సూచన.

### కురిసిన వర్షాలతో కాస్తంత భర్తీ అయిన లోటు

ఈ ఆందోళనల మధ్య కాస్త ఊరట ఏంటంటే ఇటీవలి వాయుగుండం. ఉత్తర తెలంగాణలో ఈ వాతావరణ పరిస్థితుల కారణంగా వర్షాలు కురిశాయి. మంచిర్యాల, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్ సహా మరి కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వర్షాభావ పరిస్థితులతో అసలు పంటలు చేతికి అందుతాయా లేదా అన్న ఆందోళనలో ఉన్న రైతులకు ఇది కాస్త ఊరటనిచ్చింది. ఈ సీజన్‌లో ఇదే అతి పెద్ద వర్షం అని అంటున్నారు అన్నదాతలు. తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ లెక్కల ప్రకారం జూన్ నుంచి సెప్టెంబర్ 24వ తేదీ వరకూ రాష్ట్రవ్యాప్తంగా 60 రోజుల పాటు వాన కురిసింది. ఇప్పటికే లోటు వర్షపాతం నమోదైన జిల్లాల్లో ఇప్పుడు కురిసిన వర్షాలతో కొంత లోటు భర్తీ అయ్యే అవకాశముంది.

### ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు

ఎల్‌నినో ప్రభావంపై ఖరీఫ్ సీజన్ ఆరంభం కంటే ముందే ప్రభుత్వం అప్రమత్తమైంది. అటు ఐసీఏఆర్, వ్యవసాయ వర్సిటీ కూడా రైతులకు సూచనలు చేసింది. కానీ ఎంత అవగాహన కల్పించినా ఆశించిన ఫలితం రాలేదు. నీరు ఎక్కువ అవసరమైన వరిసాగు వైపు మళ్లొద్దని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. అయినా రకరకాల కారణాలతో రైతులు వరి నాట్లు వేసుకున్నారు. ఇప్పుడు మంచి పొట్ట దశలో పంటలకు సరైన నీరు అందడం లేదు. చీడ పీడలు, తెగుళ్ల ప్రభావంతో పంటలు దెబ్బతింటున్నాయి. ఈ పరిస్థితుల్లో ధాన్యం ఉత్పత్తి తగ్గిపోయే సూచనలు కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. పైగా రానురాను ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రమవుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్?లో 10 లక్షల ఎకరాలు పైగా విస్తీర్ణంలో వరి పంట సాగు తగ్గిపోయింది. ఆ స్థానంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు మళ్లారు. కొందరు ఇంకా వేచి చూసే ధోరణిలో వర్షం రాక కోసం ఎదురు చూస్తున్నారు. ఇక ఆశించిన స్థాయిలో వర్షాలు పడే సూచనలు కనిపించడం లేదు. రాబోయే రబీ సీజన్ కోసం కసరత్తు మొదలైంది. భూగర్భ జలాలు పడిపోతున్నాయి. విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇలాంటి సమయంలో మళ్లీ రైతులంతా వరిపంట వైపు మళ్లితే ఇబ్బందులు తప్పవు. అందుకే వ్యవసాయ శాస్త్రవేత్తలు మరోసారి అప్రమత్తం చేస్తున్నారు. ఎల్‌నినో పరిస్థితులు 2026 చివరి నాటికి మరింత బలపడి 2027 ప్రారంభం వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే 11-12 నెలలపాటు తాగునీటి కోసం అధిక ప్రాధాన్యమిచ్చి ఎత్తిపోతల పథకాల ద్వారా రిజర్వాయర్లు, చెరువులు నింపేందుకు చర్యలు చేపట్టాలని చూస్తోంది ప్రభుత్వం. అనిశ్చిత వర్షపాతం, దీర్ఘకాలిక పొడి పరిస్థితులు దృష్ట్యా ప్రత్యేక "ఎల్‌నినో అసిస్టెన్స్ ఫండ్" ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. మరి ముందు ముందు పరిస్థితులు ఇంకెలా ఉంటాయి? ప్రభుత్వం ప్రణాళికలు ఎలా ఉండనున్నాయి? అన్నది చూడాలి.

# మళ్లీ ఉన్మాద ఛాయలు!

కొన్ని హఠాత్సంఘటనలు అరుదైన వ్యక్తులనూ, మనుషుల్లోని అసాధారణతనూ ప్రపంచం ముందు ఆవిష్కరిస్తాయి. బుధవారం ఒక దుండగుడి హైజాక్ యత్నంలో చిక్కుబడి, ప్రమాదపుటంచుల్లోపడిన ఫ్లై దుబాయ్ విమానం తిరిగి నిలదొక్కుకున్న ఉదంతంలో ఆ విమానం పైలెట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ పేరు ఇప్పుడు ప్రపంచం మూలమూలనా మార్మోగటానికి ఆయన ప్రదర్శించిన తెగువ, సాహసాలే కారణం. కో కెప్టెన్ దాడితో శరీరంనిండా కత్తిపోట్లున్నా, నెత్తురోడుతూ అపస్మారకంలోకి పోతున్నా కెప్టెన్ మచ్చర్ ఏమాత్రం జంకక సమయస్ఫూర్తితో, విమానాన్ని రక్షించి తీరాలన్న పట్టుదలతో కాక్‌పిట్ తలుపు లాక్ తెరవడం చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే సన్నివేశం. ఆయన స్ఫూర్తిదాయక వ్యవహారశైలి దేశదేశాల్లోని పైలెట్లకు, మొత్తం విమానయాన సిబ్బందికి భవిష్యత్తులో ఒక అధ్యయనాంశంగా మారుతుంది. సరిగ్గా పాతికేళ్లనాడు అమెరికాలో నాలుగు విమానాల్ని దారిమళ్లించి కూల్చివేసి, వేలాదిమంది మరణానికి కారణమైన ఉగ్రవాద ఉన్మాదంనుంచి ప్రపంచ దేశాలింకా సరైన గుణపాఠం నేర్చుకోలేదని ఈ హైజాక్ యత్నం రుజువుచేసింది. అది ఆత్మాహుతి దాడా... మరేదైనానా అన్నది తేల్చాల్సివున్నదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో సహా పలువురు చెబుతున్నా, దీనివెనక ఇరాన్ హస్తమున్నదని బ్రిటన్ ప్రధాని ఆండీ బర్న్‌హామ్ ఆరోపిస్తున్నారు. ఈ దుండగానికి కారకుడైన కో పైలెట్ ఒమన్ జాతీయుడు. 174 మంది ప్రయాణిస్తున్న ఆ విమానం ఎన్నో అవాంతరాలెదురైనా చివరకు సురక్షితంగా సౌదీ అరేబియాలో అడుగుపెట్టింది. కెప్టెన్ మచ్చర్‌పై కో పైలెట్ దాడి,వారి పెనుగులాట... అనుకోకుండా కాక్‌పిట్ తలుపు లాక్ తెరుచుకోవడం వంటి వరస పరిణామాలు అందులో ప్రయాణిస్తున్న వారందరినీ దిగ్భ్రాంతిలో పడేశాయి. ఈమధ్యలోనే విమానం నియంత్రణ కోల్పోయి నిమిషంలోపే 34,000 అడుగుల ఎత్తునుంచి 17,000 అడుగులకు పడిపోవటంతో ప్రయాణికులంతా ప్రాణభయంతో కేకలు వేయటం వీడియోలో రికార్డయింది. మరో 2,000 అడుగుల కిందకు జారాక అది మళ్లీ క్రమేపీ గాల్లోకి లేవడం ఒకరకంగా అదృష్టమని చెప్పాలి. ప్రయాణికుల్లో కొందరు చొరవగా లోపలికెళ్లి జరిగిందేమిటో గ్రహించి కోపైలెట్‌ను అదుపు చేయటం, ప్రయాణికుల్లో




ఒకరైన డెంటిస్టు రక్తస్రావం కాకుండా కెప్టెన్‌ను కాపాడటం ప్రశంసించ దగ్గ పనులు. ఇంకా ఆశ్చర్యకరమైన సంగతేమంటే... అనుకోకుండా ఆ విమానంలో రిలీఫ్ పైలెట్లు ఉండటం. అత్యవసర సమయంలో విమానం నడపాల్సిన కో పైలెటే నేరగాడు కావటం, పైలెట్‌కు స్పృహ లేకుండా పోవడం వంటి పరిణామాల మధ్య ఆ రిలీఫ్ పైలెట్లు లేకుంటే ఏం జరిగివుండేదో ఊహించుకుంటేనే వణుకొస్తుంది. అమెరికాలో జరిగిన ఉగ్రదాడి తర్వాత పైలెట్ లేదా కో పైలెట్ కోరుకుంటే తప్ప కాక్‌పిట్ తలుపు తెరుచుకోకుండా విమానాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. బయటినుంచి తెరిచే ప్రయత్నం దుర్లభమయ్యేంత పటిష్టంగా ఆ తలుపుంటుంది. హైజాక్ యత్నం, బెదిరింపులు వంటివి క్యాబిన్‌లో మాత్రమే జరుగుతాయనీ,కాక్‌పిట్ సురక్షితంగా ఉండేలా చూస్తే సరిపోతుందనీ ఈ సాంకేతికత తీసుకొచ్చారు. కానీ తాజా ఉదంతంలో ప్రమాదం క్యాబిన్‌లో కాకుండా, కాక్‌పిట్‌లోనే పొంచివుండటం గమనించదగ్గది. వీటి సంగతలావుంచి అసలు దుబాయ్‌లో కో పైలెట్ చాకుతో విధులకు ఎలా రాగలిగాడు? అంటే భద్రత విషయంలో మునుపటి అప్రమత్తత సన్నగిల్లిందన్నమాట! నిత్యం వేలాదిమంది ప్రయాణించే దుబాయ్ విమానాశ్రయంలో ఇలాంటి భద్రతాపరమైన లోపం చోటుచేసుకోవటం ఊహకందనిది. ప్రపంచం కక్షలు, కార్పణ్యాలతో భయానకంగా మారింది. ఇప్పుడు జరిగిన ఉదంతానికి పురిగొల్పిన పరిణామాలేమిటన్నది ఇంకా తెలియాల్సే వున్నా ఇజ్రాయెల్ గాజాలో సాగిస్తున్న మారణకాండకు ప్రతీకారంగా కో పైలెట్ ఆ దేశ పౌరులు అధికంగా వున్న విమానాన్ని కూల్చేయదల్చుకున్నాడన్న కథనాలు వెలువడుతున్నాయి. 'కంటికి కన్ను...' సిద్ధాంతం మనిషిని ఉన్మాదిగా మారుస్తుంది. సహేతుక పోరాటాలపై నీలినీడలు కమ్మేలా చేస్తుంది. ఒక ఉన్మాదానికి మరో ఉన్మాదం ఎప్పటికీ జవాబు కాదు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణే సేవా సంకల్పం





**పటాన్ చేరు సెప్టెంబర్ 02 మీ వార్త ప్రతినిధి :**

పటాన్చెరు నియోజకవర్గంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ హెల్త్ క్యాంప్
ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప కార్యక్రమాల్లో భాగంగా, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారి సూచనల మేరకు పటాన్చెరు నియోజకవర్గంలోని ఆర్సీపూర్ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్ గారి ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేక ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్‌ను మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘునందన్ రావు గారు, సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత వైద్య సేవలు అందించారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ అవసరమైన వైద్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ రఘునందన్ రావు గారి కుమార్తె డాక్టర్ గారి ఆధ్వర్యంలో వైద్య బృందం నిర్వహించింది.
మెదక్ ఎంపీ శ్రీ రఘునందన్ రావు మాట్లాడుతూ:
"మహిళల ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యానికి, సమాజ ఆరోగ్యానికి ఎంతో కీలకం. వ్యాధిని ముందుగానే గుర్తించి తగిన వైద్య సలహాలు పొందడం ద్వారా ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టవచ్చు. మహిళలకు ఉపయోగపడే ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించడం సేవా భావానికి నిదర్శనం. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు.
సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ:
"ప్రజాసేవలో మహిళల ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. సేవా సంకల్పంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత హెల్త్ క్యాంప్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు.
ఆర్సీపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీ నర్సింగ్ గౌడ్ గారు మాట్లాడుతూ:
"మా డివిజన్ పరిధిలో మహిళలకు ఉపయోగపడే ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచడం, అవసరమైన వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ అవకాశాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు.
అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షులు శ్రీ ఈర్ల రాజు ముదిరాజ్ గారు మాట్లాడుతూ:
"ప్రజాసేవే భారతీయ జనతా పార్టీ లక్ష్యం. ముఖ్యంగా మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తూ ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలవాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సేవా సంకల్ప స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు మరియు వైద్య సేవలు అందించడం కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పెద్ద సంఖ్యలో మహిళలు హెల్త్ క్యాంప్‌కు హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, మహిళలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**- ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, అక్టోబర్ 2 ( మన మీ వార్త):**





ఉప్పల్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ వార్డు కార్యాలయ ఆవరణలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను, దేశం కోసం ఆయన చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్, చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

# గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్

**రామంతాపూర్, అక్టోబర్ 2 ( మన మీ వార్త):**





రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, సమానత్వం, సామాజిక ఐక్యత వంటి మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవకు అంకితం కావాలని సూచించారు.
కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొగిలి లింగం, గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు లఘుసాని శ్రీనివాస్ గౌడ్, అజీజ్ ఖాన్, గంగపుత్ర భాస్కర్, మిట్టు గౌడ్, హరీష్ గౌడ్, గాయత్రి గౌడ్, గంగపుత్ర అశోక్, వరలక్ష్మి, తబస్సు బెగం పూస మల్లికార్జున్, పూస బాలరాజ్, శివకుమార్, ఎండీ షకీల్, ఎండీ మతీన్, నరసింహ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.
గాంధీజీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం -- ప్రజాసేవే నిజమైన నివాళి అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది.

# ఉప్పల్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ఉప్పల్, అక్టోబర్ 2 ( నమస్తే హైదరాబాద్):**





ఉప్పల్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత్ యూత్ క్లబ్ ఇన్‌చార్జ్ అధ్యక్షుడు బజార్ అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, యువకులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి శివారెడ్డి, ధర్మారెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్, కంది గంటి అశోక్ గౌడ్, బజార్ మురళి గౌడ్, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, ఎసురి యాదగిరి, మారినేని ఫణీందర్, పి. జితేందర్ రెడ్డి, బజార్ హరికృష్ణ గౌడ్, రాజవర్ధన్ గుప్తా, బికుమల్ రమేష్, విట్టల్ రావు ముదిరాజ్, దువ్వల రమేష్, ఆడపు రమేష్, తాడేపల్లి శ్రీనివాస్ గౌడ్, ఫకీర్ నర్సిరెడ్డి రాము తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.
అనంతరం నాయకులు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను, దేశం కోసం ఆయన చేసిన సేవలు, త్యాగాలను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉప్పల్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్, బీజేపీ నాయకులు, వివిధ పార్టీల కార్యకర్తలు, సర్దార్ సర్వాయి పాపన్న సంఘం అభిమానులు, భారత్ యూత్ క్లబ్ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

## అరుంధతి నగర్ సీఆర్‌పీఎఫ్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

**- గాంధీజీ ఆశయాలు, శాంతి--అహింసా మార్గాలను కొనియాడిన నాయకులు**

**జవహర్ నగర్, అక్టోబర్ 2 (వార్త ప్రతినిధి) :**



మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అరుంధతి నగర్‌లోని సీఆర్‌పీఎఫ వద్ద గాంధీజీ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.
ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ మేకల కావ్య, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు సంగీత, రాజశేఖర్, పల్లపు రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీజీ ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన శాంతి, అహింసా మార్గాలను కొనియాడారు. గాంధీజీ సిద్ధాంతాలు నేటి సమాజానికి కూడా స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన శాంతి, అహింస, సత్య మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.
ఈ వేడుకల్లో అరుంధతి నగర్ కాలనీవాసులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీజేపీ నాయకుడు కె. శివకేశవ, బీఆర్ఎస్ నాయకులు కె. విక్రమ్, వంశీ, ఎం. రాజేందర్, ఎం.డి. మోహిన్, అశోక్, ఎం.డి. అజాద్, ఎం. మనోజ్, ఎం. రాజు, చందు, పి. హరీష్, బలరాం, శ్రీనివాస్, నాగరాజు, నవీన్, ఎం. దయ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.
అలాగే జీహెచ్ఎంసీ కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీరంగూడలో 'హంపి షాపింగ్ మాల్' ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఐలాపూర్ మాణిక్ యాదవ్

**పటాన్ చేరు అక్టోబర్ 02 మీ వార్త ప్రతినిధి :**



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ డివిజన్ శివాలయం చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'హంపి షాపింగ్ మాల్' ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ ఐలాపూర్ మాణిక్ యాదవ్ గారు పాల్గొని షాపింగ్ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ, బీరంగూడ మరియు అమీన్‌పూర్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా స్థానికంగా ఆధునిక వాణిజ్య సంస్థలు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు. స్థానికంగా వ్యాపార, వాణిజ్య రంగాలు అభివృద్ధి చెందడం ద్వారా ప్రజలకు అవసరమైన వస్తువులు అందుబాటులోకి రావడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు, ఉత్తమ సేవలు అందిస్తూ 'హంపి షాపింగ్ మాల్' మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ యాజమాన్య ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## చిట్యాల లో ఘనంగా మహనీయులకు నివాళులు అర్పించిన

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్**



**చిట్యాల అక్టోబర్ 02 (మీవార్త):**

మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహనీయుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ మాట్లాడుతూ సత్యం అహింస శాంతి అనే సిద్ధాంతాలతో స్వాతంత్ర ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి యావత్ దేశాన్ని ఏకతాటిపై నడిపించిన జాతి పిత మహాత్మా గాంధీ, దేశ ఐక్యత, సమగ్రత కోసం కృషి చేసిన మహనీయుడు.. నిజాయతీకు నిలువెత్తు నిదర్శనం దివంగత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా వారు చేసిన త్యాగాన్ని గుర్తుచేశారు.... ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులు పింగళి జ్యోతి జిల్లా స్పోక్స్ పర్సన్ దొడ్డి కిష్టయ్య జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు చిట్యాల టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ సర్పంచ్ లు కొడారి అశోక్ పర్లపెల్లి రవి మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ ఉపసర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు ముద్దన నాగరాజు సీనియర్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర లక్ష్మణ్ గౌడ్ సిరిపురం కుమారస్వామి కాల్వ లక్ష్మారెడ్డి అరెపెల్లి నర్సింహా రాములు కొర్రి మైసయ్య క్యాతం మార్కండేయ గ్రామ వార్డు సభ్యులు శనిగరపు మొగిలి తీగల నాగరాజు ఏకు కిషన్ గుర్రపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు....

## పారిశుద్ధ్య కార్మికులకు జీవిత బీమా చేయించిన చామన్ పల్లి సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్

**లక్ష్మణ్ చందా అక్టోబర్ 2 మన మీ వార్త) :**



మండల కేంద్రంలోని చామనపల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని గ్రామస్థాయి సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులకు జీవిత బీమా చేయించారు. ఈ సందర్భంగా వారు చామన్ పల్లి సర్పంచ్ లక్ష్మి సుదర్శన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గ్రామస్తులు సర్పంచును అభినందించారు.

# మహాత్మా గాంధీ చూపిన శాంతి, అహింస మార్గాలతోనే సమసమాజ స్థాపన

- మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, అక్టోబర్ 2 ( మన మీ వార్త):

మహాత్మా గాంధీ చూపిన శాంతి, అహింస మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు.

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం వద్ద, గణేష్ నగర్ కాలనీలోని మహాత్మా గాంధీ విగ్రహాలకు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమసమాజ స్థాపన కేవలం శాంతి, అహింస అనే ఆయుధాల ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ప్రపంచానికి చూపిన శాంతి, అహింస సిద్ధాంతాలు నేటికీ ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు.





ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, బాలకృష్ణ గౌడ్, రామాంజనేయులు, శ్యామ్, మార్కా శీను, శివ, గణేష్ నగర్ అసోసియేషన్ సభ్యులు రాజమౌళి, దేవేందర్, వెంకన్న, దశరథ్ రెడ్డి, గణేష్, నాగేష్, ఈశ్వరయ్య, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల అంగన్వాడి(1) సెంటర్లో ఘనంగా పోషణ మాసోత్సవ వేడుకలు

చిట్యాల అక్టోబర్ 02 (మీవార్తా) :

చిట్యాల మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ నెంబర్ వన్ లో టీచర్ చింతల సంధ్యారాణి టి సుజాత ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ తౌటమ్ లక్ష్మి అత్తయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం రోజున గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీ చిత్రపాట పటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు అనంతరం సర్పంచ్ పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు ప్రీ స్కూల్ పిల్లలు అంగన్వాడి సెంటర్ ద్వారా అందే పౌష్టికమైన ఆహారాన్ని పొందాలని ఆమె కోరారు. అనంతరం అంగన్వాడి టీచర్ చింతల సంధ్యారాణి మాట్లాడుతూ గర్భిణిగా ఉన్నప్పటి నుండి పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు వెయ్యి రోజుల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు పోషక విలువలు ఉన్న ఆహారము ప్రతిరోజు తీసుకోవాలని పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవితాలను సాగించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శనిగరం మొగిలి వేల్పుల లక్ష్మి, ఆయాలు లావణ్య విజయ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.

- పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా, అక్టోబర్ 02(మన మీ వార్త)





కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. యావత్తు దేశాన్ని స్వాతంత్ర్య సంగ్రామంలో సంఘటితం చేసి ముందుండి శాంతి, అహింస మార్గాలలో నడిపించారని అన్నారు. గాంధీజీ జీవితాన్ని అందరం స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. తన జీవితాన్ని మొత్తం భారతదేశ స్వాతంత్ర్యం కొరకు అర్పించారని కలెక్టర్ గుర్తు చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. ప్రతి ఒక్కరు గాంధీజీ చూపిన మార్గంలో పయనించాలని చెప్పారు. సమాజంలోని రుగ్మతల నిర్మూలనలో, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని కలెక్టర్ తెలిపారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ రాథోడ్ రమేష్ మాట్లాడుతూ, భారత స్వాతంత్రం కొరకు శాంతి, అహింసా, సత్యం మార్గాలలో నడుస్తూ, గాంధీజీ తన జీవితాన్ని త్యాగం చేశారని వివరించారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని, దేశ అభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని తెలిపారు.

ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు మాట్లాడుతూ, గాంధీజీ గొప్పతనాన్ని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పాత్రను వివరించారు. ఈ జయంతి వేడుకలలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి: జీవో నెంబర్ 25 రద్దు చేయాలి

- ఎస్టిటియుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం

అక్టోబర్ 2 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి



విద్యాబోధనలో ఉపాధ్యాయులకు శాపంగామారిన జీవో నెంబర్ 25 ను ప్రభుత్వం రద్దుచేయాలని ఎస్టిటియు సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం అన్నారు. శుక్రవారం సంగం పిలుపుమేరకు ప్రభుత్వం ప్రాథమిక విద్య రంగాన్ని బలోపితం చేయాలని లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అధికార పార్టీ నాయకులకు వెంకటేష్ ఆధ్వర్యంలో సంఘం బాధ్యులు వినతిపత్రాలు సమర్పించారు. వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వం ఓవైపు విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్న శుభ సందర్భంలో విద్యార్థులకు ఉపాధ్యాయుల కొరుతతో తరగతి గదిలో అనుకున్న సామర్థ్యాల విద్యాబోధనలో చేపడుతున్న కొత్త విధానాల అమలుతో ప్రాథమిక పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారి పేద విద్యార్థుల పాలిట శాపంగా అశాస్త్రీయంగా ఉన్న ఉపాధ్యాయులకు పని భారం ఒత్తిడి పెరుగుతుందన్నారు. స్వేచ్ఛ వాతావరణంలో పెరిగే బోధనలకు అంతరాయం కలిగే విధంగా ప్రభుత్వం తీరుందన్నారు. విద్యారంగ మార్పులు ఉపాధ్యాయులను విదేశాల్లో అమలు అవుతున్న విద్యా విధానాన్ని అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేయాలని చేస్తున్న తరుణంలో 20 నుండి 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులతో ఐదు తరగతులు ఐదు తరగతులకు 18 సబ్జెక్టులు బోధనతోపాటు ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పాల్గొనడం పట్ల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మకమైన విద్య ఎలా అందుతుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనకోసంశుక్రవారంనగరంలోనిఇందిరాపార్క్ వద్ద జరగాల్సిన అమరణ నిరాహార దీక్ష పోలీసుల అనుమతి రాకపోవడంతో ఇలా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యం నర్సాపూర్ తూప్రాన్ మండలాల అధ్యక్షుడు గణేష్ యాదగిరి లుపాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా ఉప్పల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

- ఎంఎంసీ కార్మికులకు సన్మానం, భరోసా

ఉప్పల్, అక్టోబర్ 2 ( మన మీ వార్త):

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.తదుపరి ఎంఎంసీ కార్మికులను ఘనంగా సన్మానించి, వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు షామీర్‌పేట్ ధర్మారెడ్డి, ఉప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్,







ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, దువ్వల రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఫకీర్ నర్సిరెడ్డి, ఏ. సూరి యాదగిరి, బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు ఆడెపు రమేష్, గిరిజన మోర్చా అధ్యక్షుడు బానోత్ రాజు నాయక్, మమత, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర జ్యోతి, శారద, ఎంఎంసీ కార్మికులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్‌లో ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

- జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు

రామంతపూర్, అక్టోబర్ 2 ( మన మీ వార్త):

రామంతపూర్‌లో జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం నాయకులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతాన్ని ఆయుధంగా చేసుకుని ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటిన మహాత్ముడిగా గాంధీజీ చరిత్రలో చిరస్థాయిగా





నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

అదేవిధంగా లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి రెండో ప్రధానమంత్రిగా సేవలందించి, సరళత, నిజాయితీ, క్రమశిక్షణతో ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని గుర్తుచేశారు. దేశ సమగ్రత, శాంతి, అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. జై జవాన్.. జై కిసాన్ నినాదంతో దేశ సైనికులు, రైతుల ప్రాధాన్యతను శాస్త్రి ప్రపంచానికి చాటారని కొనియాడారు.దేశం కోసం జీవితాలను అంకితం చేసిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, యువత వారి జీవిత చరిత్రలను తెలుసుకుని దేశ సేవకు ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు డి.టి. మల్లయ్య గంగపుత్ర, బి. నరసింహా, కే. లక్ష్మణ్, ఎస్. మల్లేష్ యాదవ్, వెంకటేష్, పూనమ్, వీరభద్ర, కుమారి అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



- గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పించిన డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, సింగిరెడ్డి పద్మా రెడ్డి

బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 02(మన మీ వార్త)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో





మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం పొంద గల మహాత్మా గాంధీ విగ్రహానికి పుష్పాంజలు ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ చెంగిచెర్ల డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ కళ్యాణ్ కుమార్, పోగుల దిలీప్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ నేతలు పాల్గొని , విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని, దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన విధానం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## నాచారం హెచ్‌ఎంటీ నగర్ డివిజన్‌లో ఘనంగా స్వచ్ఛభారత్

-- బీజేపీ నాయకులు, స్థానికుల శ్రమదానం





నాచారం, అక్టోబర్ 2 ( మన మీ వార్త):

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నాచారం హెచ్‌ఎంటీ నగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్, అన్నపూర్ణ కాలనీ, రవీంద్ర నగర్ కాలనీలలో శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గోపాల్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజారోగ్యం మెరుగుపడాలంటే ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆయా కాలనీల ప్రజలు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని శ్రమదానం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, జిల్లా కార్మిక విభాగం సెల్ కన్వీనర్ యోగేశ్వర్ రెడ్డి, గడ్డం రాజిరెడ్డి, గంధమల్ల గోపి, వేణుగోపాల్ రెడ్డి, మోర నరసింహారెడ్డి, యాదిరెడ్డి, నరసింహమూర్తి, సోమయ్య, మంజుల వాణి, కళావతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

జవహర్ నగర్ , అక్టోబర్ 2: (వార్త ప్రతినిధి)



కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) కాప్రా మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి నేతృత్వంలో బాలాజీ నగర్‌లోని బాపూజీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ చూపిన శాంతియుత మార్గం, ఉప్పు సత్యాగ్రహం వంటి పోరాటాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టిన మహనీయుడు గాంధీజీ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి కొండా సత్యం సాగర్, డిహెచ్‌పిఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మల్లేశం, ఏఐటియుసి మండల అధ్యక్షులు అంబల ఎల్లయ్య, శాఖ సహాయ కార్యదర్శి నాని, కె. రుక్మియా, ఎరుకల సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

మన మీ వార్త అక్టోబర్ 02 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా పబ్లిక్ గార్డెన్‌లో శుక్రవారం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, మాజీ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి తదితరులు గార్లతో పాటు ప్రజా ప్రతినిధులు, అభిమానులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ అహింస, సత్యం, శాంతి, సత్యాగ్రహం వంటి గొప్ప సిద్ధాంతాలతో భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని అన్నారు. దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించిన గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతి నిధులు వారి సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు ,వారి అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మన మీ వార్త అక్టోబర్ 02 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ: జిల్లాలోని 16 PM SHRI పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సమగ్ర విద్య అందించేందుకు ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ూ.ఎ. +అతీఅత్థుం +శీబను ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక విద్యలో D.Ed./B.Ed. (Special Education) అర్హతతో పాటు సంబంధిత విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను 07-10-2026లోగా జిల్లా విద్యాశాఖాధికారి , హనుమకొండ కార్యాలయంలో అప్లై చేసుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లాలోని 16PM SHRI పాఠశాలల్లో ప్రత్యేక ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ L.V. గిరి రాజ్ గౌడ్ తెలిపారు.

# దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా







- బోడుప్పల్ ఇందిరానగర్ చిత్తరమ్మ పోచమ్మ ఆలయంలో బీజేపీ నేతలు పూజలు
- జిల్లా ఎండోమెంట్ కన్వీనర్ ఆదిమూలం కరుణాకర్ ఆధ్వర్యంలో - నిరసన

బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్ (మన మీ వార్త):

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పరిధి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ ధార్మిక అన్నవజుల సూర్యప్రకాశ్ రావు పిలుపుమేరకు, మేడ్చల్ రూరల్ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, ఇందిరానగర్ చిత్తారమ్మ పోచమ్మ దేవాలయంలో మేడ్చల్ రూరల్ జిల్లా ఎండోమెంట్ కన్వీనర్ ఆదిమూలం కరుణాకర్ ఆధ్వర్యంలో, శ్రీ రాముడు ధనవంతుని దేవుడని, శివుడు పేదల దేవుడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి సద్బుద్ధి కలగాలని చిత్తారమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించడం జరిగింది అని బీజేపీ నేతలు తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జనరల్ సెక్రెటరీ గోన శ్రీనివాస్, చిత్తారమ్మ పోచమ్మ దేవాలయం చైర్మన్ జెనిగా వెంకటేష్ యాదవ్, లేబర్ సెల్ కన్వీనర్ దాసరి మహేష్ యాదవ్, ఎండోమెంట్ కో కన్వీనర్ నవ్య రెడ్డి, మాధవి, లత, పి. అశోక్, డివిజన్ కన్వీనర్ ఏం. అశోక్, సీనియర్ నాయకులు గొల్లపూడి శ్రీనివాస్ రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ ఆదిమూలం రమాదేవి, లీలావతి, డివిజన్ జనరల్ సెక్రెటరీ భానుకుంట వేణుగోపాల్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ ధర్మపురి అరవింద్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ పర్వతం నాగేంద్ర చారి, సీనియర్ నాయకులు జే. నర్సింగ్ మేడిపల్లి కన్వీనర్ ఎం. సంజీవ, సెక్రెటరీ ఆర్. రోజా, కో కన్వీనర్ బి. మల్లేష్, బీజేవైఎం నాయకులు వంశి, నాని పాల్గొన్నారు.

# జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి







- మీడియా కమిషన్ సిఫార్సుల మేరకు కొత్త మీడియా చట్టం తీసుకురావాలి
- టీయూడబ్ల్యూజే మేడ్చల్ శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టుల నిరసన ర్యాలీ

ఉప్పల్, అక్టోబర్ 2 ( మన మీ వార్త):

జాతీయ మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, మీడియా కమిషన్ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం కొత్త మీడియా చట్టాన్ని తీసుకొచ్చి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (×జీఖ) పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఖఔజీ) మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన ర్యాలీ నిర్వహించారు.

ఈసీఐఎల్ చౌరస్తా నుంచి నిర్వహించిన ర్యాలీ అనంతరం గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి. వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు పి. మల్కయ్య అతిథులుగా పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే జాతీయ మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేసి, దాని సిఫార్సుల ఆధారంగా సమగ్ర మీడియా చట్టాన్ని తీసుకురావాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే కాప్రా ప్రెస్ క్లబ్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా), మేడిపల్లి ప్రెస్ క్లబ్, ఉప్పల్ ప్రెస్ క్లబ్, షామీర్‌పేట్ ప్రెస్ క్లబ్, కీసర ప్రెస్ క్లబ్, ఘట్కేసర్ ప్రెస్ క్లబ్, అల్వాల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులతో పాటు జవహర్‌నగర్, మల్కాజిగిరి ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జర్నలిస్టుల నిరసనకు మద్దతు తెలిపి ర్యాలీలో పాల్గొన్న వారిలో ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ నాయకులు కె. ధర్మేంద్ర, టి. సత్యప్రసాద్ ఉన్నారు.

# టాస్కా చిల్కానగర్ డివిజన్ నూతన శాఖ ఘనంగా ఆవిర్భావం







---సీనియర్ సిటిజన్ల అనుభవ సంపదను సమాజ ప్రగతికి వినియోగించాలి: మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి

చిల్కానగర్, అక్టోబర్ 2 ( మన మీ వార్త):

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్కా) చిల్కానగర్ డివిజన్ నూతన శాఖ ఆవిర్భావ సమావేశం శుక్రవారం చిల్కానగర్‌లోని నోవా బాంకెట్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలో వివిధ రంగాల్లో సేవలందించి 60 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సుమారు 100 మంది సీనియర్ సిటిజన్లు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. శాఖ అధ్యక్షుడు బొమ్మగాని దాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉప్పల్ తహసీల్దార్ పూల్ సింగ్ చౌహాన్, ఉప్పల్ ఏసీపీ వెంకట్ రెడ్డి, టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి. నరసింహారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి వెంకటయ్య గౌడ్, రాజిరెడ్డి, బీజేపీ ఉప్పల్ కన్వీనర్ దేవసాని బాలచందర్, నెర్థం భాస్కర్ గౌడ్, అంబటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**సీనియర్ సిటిజన్ల సేవలు సమాజానికి మార్గదర్శకం**

ఈ సందర్భంగా సీపీ బి. సుమతి మాట్లాడుతూ, నేడు సమాజం అనుభవిస్తున్న అభివృద్ధి, సంపద, సౌకర్యాల వెనుక గత తరాల సీనియర్ సిటిజన్ల కృషి, త్యాగం, సేవలు ఉన్నాయని అన్నారు. తరాల మధ్య అంతరాలను అర్థం చేసుకుని పరస్పర గౌరవంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. నేటి యువతలో అపారమైన శక్తి, సామర్థ్యాలు ఉన్నాయని, వారికి సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్ తరాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థకు తరాల మధ్య పరస్పర అవగాహన ఎంతో అవసరమని పేర్కొన్నారు.

సీనియర్ సిటిజన్ల గౌరవం, భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, వారి సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ కూడా ప్రత్యేక దృష్టి సారిస్తోందని సీపీ తెలిపారు. సీనియర్ సిటిజన్లు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించేలా కుటుంబ సభ్యులు, సమాజం, ప్రభుత్వ యంత్రాంగం కలిసి కృషి చేయాలని ఆకాంక్షించారు.

**-----సామాజిక పార్కు, వాకింగ్ ట్రాక్‌కు ప్రతిపాదనలు**

ఉప్పల్ తహసీల్దార్ పూల్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, చిల్కానగర్ ప్రాంతంలో సీనియర్ సిటిజన్లకు ప్రత్యేకంగా ఉపయోగపడే సామాజిక పార్కు, వాకింగ్ ట్రాక్ వంటి సౌకర్యాలు లేవన్నారు. సీనియర్ సిటిజన్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన స్థలాన్ని ప్రభుత్వం నుంచి కేటాయించేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తానని హామీ ఇచ్చారు.

**-----ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సీనియర్ సిటిజన్ సెల్ ఏర్పాటు చేయాలి**

టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి. నరసింహారావు మాట్లాడుతూ, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సీనియర్ సిటిజన్లు ఎదుర్కొంటున్న సమస్యలు, జాప్యాలను పరిష్కరించేందుకు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేక సీనియర్ సిటిజన్ సెల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వృద్ధుల అర్జీలను ప్రాధాన్యతతో స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేలా ప్రత్యేక వ్యవస్థ ఉండాలని సూచించారు.

**----సీనియర్ సిటిజన్ల కోసం అన్ని వసతులు కల్పించేందుకు కృషి: దాస్ గౌడ్**

టాస్కా చిల్కానగర్ డివిజన్ శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొమ్మగాని దాస్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న సీనియర్ సిటిజన్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘ సభ్యుల సహకారంతో చిల్కానగర్ సీనియర్ సిటిజన్ల కోసం సామాజిక పార్కు, వాకింగ్ ట్రాక్, ప్రత్యేక భవనం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు.

సీనియర్ సిటిజన్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.

**----నూతన కమిటీ ఎన్నిక**

అనంతరం టాస్కా చిల్కానగర్ డివిజన్ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: బొమ్మగాని దాస్ గౌడ్

ప్రధాన కార్యదర్శి: బోడ విద్యాసాగర్

కోశాధికారి: షామీర్‌పేట్ చంద్రయ్య

అడ్వైజర్లు: శంభు ప్రసాద్, పెండెం నాగార్జున, రామ్‌చర్ల బలరాం, దండు అంజయ్యకార్యవర్గ సభ్యులు: మరో పది మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బోడ విద్యాసాగర్, పెండెం నాగార్జున, షామీర్‌పేట్ చంద్రయ్య, పురుషోత్తం, రామ్‌చర్ల బలరాం, శ్రీనివాస్ రెడ్డి, పల్లె రాములు, సదాశివరెడ్డి, పి. రామ్ రెడ్డి, శంభు ప్రసాద్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్ల అనుభవం సమాజానికి సంపదగా, వారి సేవలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొంటూ టాస్కా చిల్కానగర్ డివిజన్ నూతన శాఖ సేవా ప్రస్థానాన్ని ప్రారంభించింది.

## మహాత్ముడి ఆశయాలను ఆచరించడమే ఘన నివాళి

**కూకట్‌పల్లి :** మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్?1లో గాంధీజీ విగ్రహానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను అధికారులు గుర్తుచేసుకున్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిజాయితీ, బాధ్యతాయుతమైన విధానాలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. అనంతరం కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ డైరెక్టర్ (యూబీడీ), మేనేజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది గాంధీజీకి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

# బీరంగూడలో 'హంపి షాపింగ్ మాల్' ప్రారంభం

- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్
- స్థానికంగా వాణిజ్య రంగాలు విస్తరించడం శుభపరిణామం: ఎమ్మెల్యే

పటాన్ చేరు సెప్టెంబర్ 02 మీ వార్త ప్రతినిధి





సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోనిబీరంగూడ డివిజన్ శివాలయం చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హంపి షాపింగ్ మాల్' ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ నరసింహ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి మాల్‌ను లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ..బీరంగూడ పరిసర ప్రాంతాలు శరవేగంగా దినదినాభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఇక్కడి ప్రజల అవసరాలు తీర్చేందుకు ఇలాంటి ఆధునిక షాపింగ్ మాల్స్ రావడం ఎంతో సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. గతంలో చిన్న వస్తువు కొనుగోలు చేయాలన్నా నగరానికి వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు స్థానికంగానే సకల సౌకర్యాలతో కూడిన షాపింగ్ మాల్స్ అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు సమయం, శ్రమ ఆదా అవుతాయని తెలిపారు. స్థానికంగా వ్యాపార, వాణిజ్య రంగాలు విస్తరించడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని వారు ఆకాంక్షించారు. వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు, ఉత్తమ సేవలు అందిస్తూ యాజమాన్యం వ్యాపారంలో మరింత ఉన్నతి సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ యాజమాన్య ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖ నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జవహర్ నగర్ అరుంధతి నగర్‌లో కబూతర్ జాలి కంపెనీ తీరుపై స్థానికుల ఆగ్రహం

- అధికారుల నిర్లక్ష్యంపై నిరసన

జవహర్ నగర్ , అక్టోబర్ 2: (వార్త ప్రతినిధి)

జవహర్ నగర్ పరిధిలోని అరుంధతి నగర్ కాలనీలో కబూతర్ జాలి (పిజాన్ మెష్ ) తయారీ కంపెనీ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ సమస్యలను పట్టించుకోకుండా, విద్యుత్ శాఖ అధికారులు కేవలం సదరు ఫ్యాక్టరీ యాజమాన్యానికే ప్రత్యేకంగా 20 ఫిట్ల రోడ్ కు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కేటాయించడంపై కాలనీవాసులు మండిపడుతున్నారు. 30 ఫిట్ల

**రోడ్డుపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వదిలి ఫ్యాక్టరీకే ప్రాధాన్యం:**

కాలనీ రోడ్డులో ఉన్న సాధారణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రతిపాదనలను పక్కనపెట్టి, కేవలం కబూతర్ జాలి కంపెనీ ప్రయోజనాల కోసమే అధికారులు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సాధారణ ప్రజల విద్యుత్ అవసరాలు, భద్రతను విస్మరించి, ప్రైవేటు ఫ్యాక్టరీకి ప్రాధాన్యం ఇవ్వడం వెనుక ఉన్న అంతర్యమేమిటని విద్యుత్ అధికారులను నిలదీస్తున్నారు.

**మైనర్ బాలలతో పనులు -- నిబంధనలకు తిలోదకాలు:**

సదరు కబూతర్ జాలి కంపెనీలో చట్ట విరుద్ధంగా మైనర్ పిల్లలను కార్మికులుగా పెట్టుకొని పనులు చేయిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తున్న ఈ ఫ్యాక్టరీపై కార్మిక శాఖ, బాలల హక్కుల పరిరక్షణ అధికారులు తక్షణమే దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**గత ఘటనలను గుర్తుచేస్తూ భయాందోళన:**

గతంలో అరుంధతి నగర్‌లో విద్యుత్ షాక్ కారణంగా ఒక బాలుడు మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయాన్ని స్థానికులు ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ చేదు జ్ఞాపకాలు ఇంకా మానకముందే, ఆరు సంవత్సరాల చిన్నారిపై జరిగిన అగత్యం ఘటనలోనూ ఫ్యాక్టరీ యాజమాన్యం తీవ్ర బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని, బాధితులకు ఎలాంటి న్యాయం చేయలేదని తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.





**తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి:**

పదే పదే అక్రమాలకు, కాలనీవాసుల భద్రతకు ముప్పుగా పరిణమిస్తున్న ఈ కబూతర్ జాలి ఫ్యాక్టరీపై రెవెన్యూ, పోలీస్, విద్యుత్ కార్మిక శాఖ అధికారులు సంయుక్తంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని అరుంధతి నగర్ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- టీయూడబ్ల్యూజె (ఐజేయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే
- ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, మీడియా కమిషన్ ఏర్పాటుకై డిమాండ్
- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజుకు వినతి

మన మీ వార్త అక్టోబర్ 02 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



హనుమకొండ : జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమానికి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐజేయూ అనుబంధ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజె) హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డిమాండ్ల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ జయంతిని పురస్కరించుకుని పబ్లిక్ గార్డెన్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి జర్నలిస్టులు నిరసన తెలిపారు. బ్యానర్ పట్టుకుని సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి పూలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయికి అందజేశారు. అలాగే వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రాలు అందజేశారు. దేశంలో మారుతున్న మీడియా రంగ పరిస్థితులను సమగ్రంగా సమీక్షించి విధానపరమైన సిఫార్సులు చేసేందుకు కొత్త మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. మీడియా సిబ్బంది, వార్తా సంస్థల భద్రతకు ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.కొత్త కార్మిక చట్టాల్లో విలీనమైన 1955, 1958 నాటి వర్కింగ్ జర్నలిస్టుల ప్రత్యేక చట్టాల ద్వారా గతంలో కల్పించిన హక్కులు, ఉద్యోగ భద్రత, పని గంటలు, వివాద పరిష్కార విధానాలు, సేవల విరమణకు సంబంధించిన రక్షణలను పునరుద్ధరించాలని కోరారు. ప్రింట్, ప్రసార, డిజిటల్ మీడియా ఉద్యోగులకు వర్తించేలా కొత్త వేతన బోర్డును వెంటనే ఏర్పాటు చేసి ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలను సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు వైద్య సదుపాయాలను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. స్వేచ్ఛాయుతమైన, ఆర్థికంగా భద్రమైన మీడియా వ్యవస్థ ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరమని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఐజేయూ చేస్తున్న ఆందోళనను గమనించి 143 యూనియన్ నాయకులు కూడా పోస్ట్ కార్డుల పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్న గడిచిన పదేళ్ళు కేసిఆర్ మోచేతి నీళ్లు తాగి నేడు జర్నలిస్టులకు నీతులు చెబుతుండడం సిగ్గు చేటని అన్నారు. నిత్యం పాలాభిషేకాలతో కాలం గడిపి ఏనాడూ జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోని అలాంటి వారిని జర్నలిస్టులు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం కేశవమూర్తి, ఊటుకూరు సాయిరామ్, రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పీవీ మదన్ మోహన్, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జిల్లా కోశాధికారి పొడిశెట్టి విష్ణువర్ధన్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి, ఎం. రాజేంద్ర ప్రసాద్,జిల్లా కార్యవర్గం విజయ్ భాస్కర్, గన్ను సంతోష్ కుమార్, ఉస్మాన్ పాషా, ఎం.ఏ.వాజీద్, దండు మోహన్, ఏ. కొమ్మాలు, బిక్షపతి యాదవ్, నయీమ్ పాషా, బొజ్జం చొక్కారావు,కత్తి రాజు, రమేష్,ముదిగిరి ఓదెలు, ప్రమోద్, అల్లే రామారావు, ప్రదీప్, బి. శ్రీహరి రాజు, శాగంటి శ్రీనివాస్, పి. కిషోర్, కుక్కల రాజు,శోభన్ బాబు, వంగ రమేష్,గోలి రవి, సిద్దోజు రాకేష్, మోయిన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల ప్రతినిధి మన మీ వార్త

పరకాల పట్టణంలోని అమరవీరుల మైదానం (స్మారక భవనం) చాపల బండ యందు నిర్వహించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సత్యం, అహింస, శాంతి, సేవ అనే మహాత్మా గాంధీజీ చూపిన మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.గాంధీజీ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు.



## దసరా నాటికి అమ్మవారి రథం ప్రారంభం

- తుదిమెరుగులు దిద్దుతున్న కళాకారులు
- మాడవీధుల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే...

మన మీ వార్త అక్టోబర్ 02 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





దసరా పర్వదినం నాటికి భద్రకాళి అమ్మవారి రథాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా పనులను వేగవంతం చేయాలని...వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి., జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, అధికారులను ఆదేశించారు. భద్రకాళి ఆలయ పరిసరాల్లో కొనసాగుతున్న మాడవీధుల నిర్మాణ పనులను వారు క్షేత్రస్థాయిలో శుక్రవారం పర్యటించి పరిశీలించారు. తొలుత భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో నిర్మాణంలో ఉన్న మాడవీధులు, అమ్మవారి రథం పనులను పరిశీలించారు. దసరా ఉత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అమ్మవారి రథానికి సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయని, కళాకారులు రథానికి తుదిమెరుగులు దిద్దుతున్నారని తెలిపారు. దసరా నాటికి రథాన్ని సిద్ధం చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మాడవీధుల నిర్మాణం పూర్తయితే ఆలయానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం కలగడంతో పాటు ఉత్సవాల నిర్వహణకు అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. భక్తుల సౌకర్యం, ఆలయ ప్రాశస్త్యాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని కలెక్టర్,ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, మిగిలి ఉన్న పనులు, దసరా ఉత్సవాల నాటికి పూర్తి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.

నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఖఖణా అధికారులు అజిత్ రెడ్డి,భీమ్ రావు,ఆలయ ఈఓ సునీత తదితరులు ఉన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు





మన మీ వార్త అక్టోబర్ 02 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి అదనపు కమిషనర్ ఇసంపల్లి జోనా, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, వింగ్ అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలను, ఆయన చూపిన సత్యం, అహింస మార్గాలను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, జనూ లక్ష్మారెడ్డి, వీనూ డాక్టర్ రాజేష్, ఉప కమిషనర్లు ప్రసన్న రాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్ బాబు, హార్టికల్చర్ ఆఫీసర్ ప్రశాంత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సంజయ్ కుమార్, రవికుమార్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్యం, అహింస నినాదంతో స్వదేశం కోసం పోరాడిన గొప్ప దార్శనికుడు మహాత్మ గాంధీ

### – మాజీ మంత్రి కొండా సురేఖ

మన మీ వార్త అక్టోబర్ 02 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





ఈరోజు గాంధీ జయంతి సంధర్భంగా వరంగల్ పోస్ట్ ఆఫీస్ స్టేషన్ రోడ్డు లో గల మహాత్మగాంధీ విగ్రహనికి మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొండా సురేఖ గారు మాట్లాడుతూ గాంధీ గారి సిద్ధాంతాలను దృష్టిలో ఉంచుకొని నవ భారత నిర్మాణానికి మనమందరం పనిచేయాలి తెపిపారు.మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి, సామరస్యాన్ని ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని,గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు.గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని, సమాజంలో శాంతి, సోదరభావం, సామాజిక సమానత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి సురేఖ గారు పిలుపునిచ్చారు.గాంధీజీ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని మాజీ మంత్రి సురేఖ గారు అన్నారు.

## జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజె (ఐజేయు) జాతీయ కమిటీ ఆదేశానుసారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు

మన మీ వార్త అక్టోబర్ 0 2 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

అక్టోబర్ 2, 2026 జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ కార్యాలయం ఎదుట ఉన్న విగ్రహనికి పూలమాల వేసిజర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జాతీయ కమిటీ తీర్మానం మేరకు నేడు "పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్" దినంగా పాటించాలన్న పిలువు లో భాగంగా ఈరోజు జిల్లా కమిటీ విజవంతంగా నిర్వహించింది.జరిగిన కార్యక్రమాన్ని వివరిస్తూ జాతీయ కౌన్సిల్ మెంబర్ సంగోజు రవి మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సదుపాయం, ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ స్థాయి వైద్యశాలలో ఉచిత వైద్యాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న ఇండ్లు ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా వరంగల్ తూర్పులో నిర్మాణం పూర్తయినప్పటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయడంలో ప్రజాప్రతినిధులు అధికారులు వహిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వరంగల్ జిల్లా యూనియన్ అధ్యక్షులు శ్రీరామ్ రాంచందర్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న జర్నలిస్ట్ సమస్యలను తొలిగించే విదంగా జాతీయ, రాష్ట్ర నాయకుల అడుగులో అడుగు వేస్తూ జిల్లా కమిటీలు ముందుకు సాగుతున్నాయి అన్నారు. వరంగల్ జిల్లాలో అనేక సమస్యలతో సతమతమవుతున్న జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని అందులో భాగంగానే ఈరోజు జాతిపిత మహాత్మా గాంధీకీ జర్నలిస్టుల సమస్యలపై లిఖితపూర్వకంగా రాసి వినతి పత్రం సమర్పించామన్నారు. సత్వరమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరించి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యుజె( ఐజేయు) జిల్లా అధ్యక్షులు శ్రీరాం రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, కోశాధికారి కొదాటి గోపాల కృష్ణ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు కందుల శ్రీధర్,ఉపాధ్యక్షులు జన్ను స్వామి, కూర్న వెంకటేశ్వర్లు, మహాదేవుని జగదీష్, సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్,చింతనూరి రాజు,బాధవత్ బాలాజీ, కార్యవర్గ సభ్యులు హుస్సేన్ పాషా,అక్రమ్,బాబర్, దేసు లక్ష్మణ్,కందుల శ్రీనివాస్,గాదె రవి,శీలం రమేష్, సీనియర్ జర్నలిస్ట్ పెరుమాండ్ల మధు,ఎండి సయీద్,సామల సూర్య ప్రకాష్, వలిషెట్టి సుధాకర్, తాడూరు గోపి కొలనుపాక కుమారస్వామి ఎలుగందుల అజయ్ చిన్నబాబు, చైతన్య సాజిద్ పాషా, నితీష్,అమీర్,చిట్టి బాబు,మురళి, రాజేందర్ తదితర జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి.

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.

మన మీ వార్త అక్టోబర్ 02 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు గాంధీజీ ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీజీ 1869 అక్టోబర్ 2 న గుజరాత్ లోని పోరుబందర్లో జన్మించారని తెలిపారు. ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడని, సత్యము, అహింసలు గాంధీజి నమ్మే సిద్ధాంత మూలాలని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలని, అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి చెప్పారని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, డిఐఓ అప్పలనాయుడు, జిఎం ఇండస్ట్రీస్ సిద్ధార్థ రెడ్డి, ఎస్.సి కార్పొరేషన్ ఈడి ధర్మ నాయక్, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, ఈడిఎం దేవేందర్, కాంప్లెక్స్ లోని సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ హోమియో కళాశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

రామంతపూర్, అక్టోబర్ 2 ( మన మీ వార్త):



రామంతపూర్లోని జీఆర్ఎస్ ప్రభుత్వ హోమియోపతి కళాశాలలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. లింగరాజు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ సూచించిన అహింస, సత్యం, ధర్మం వంటి సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ తమ వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు డా. శ్రీనివాసరెడ్డి, డా. కృష్ణమూర్తి, చీఫ్ కోఆర్డినేటర్ డా. దాసరి పార్థసారథి, కళాశాల వైద్యులు, పీజీ విద్యార్థులు, ఇంటర్న్లు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వికసిత్ గ్రామపంచాయతీ ప్లాన్ గ్రామసభలు.




మన మీ వార్త అక్టోబర్ 02 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

మహబూబాబాద్ జిల్లా గ్రామపంచాయతీలలో వికసిత్ గ్రామపంచాయతీ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లాలోని (482) గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు గ్రామసభలు నిర్వహించడం జరిగింది. డోర్నకల్ మండలం, ములకలపల్లి గ్రామపంచాయతీలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, డిఆర్డిఓ అడిషనల్ పిడి మల్లేశ్వరి, డిపీఓ రేవంత్, జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రపంచానికి ఆదర్శంగా మహాత్మా గాంధీ ఆశయాలు

- గాంధీజీ అనుసరించిన శాంతియుత మార్గంలోనే సమాజాభివృద్ధి సాధ్యం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

మన మీ వార్త అక్టోబర్ 02 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు గాంధీ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, తదితరులు మహాత్మా గాంధీ అనుసరించిన మార్గం, ఆశయాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ 157వ జయంతి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతిని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. గాంధీజీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి వంటి మహనీయులు దేశం కోసం చేసిన సేవలు, త్యాగాలను ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు.

శాంతియుతంగా ఏదైనా సాధించగలమని ఆచరించిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని పేర్కొన్నారు. గాంధీజీ త్యాగాలు, అందించిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలు, త్యాగాలను భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. దేశ ప్రధానిగా లాల్ బహుదూర్ శాస్త్రి అందించిన సేవలు ఎంతో గొప్పవని తెలిపారు.

ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి యుగ పురుషులని, వారి గొప్పతనం, సేవల గురించి ఎంత చెప్పినా తక్కువేనని అన్నారు. దేశాన్ని శాంతియుత మార్గంలో స్వరాజ్య సాధనకు కృషి చేసిన మహనీయులు గాంధీజీ అని పేర్కొన్నారు. గాంధీజీ అనుసరించిన మార్గాన్ని, ఆశయాలు, త్యాగాలను ప్రపంచ దేశాలు గుర్తు చేసుకుంటున్నాయని తెలిపారు.

గాంధీజీ అనుసరించిన శాంతియుత మార్గం ప్రపంచవ్యాప్తంగా నెల్సన్ మండేలా వంటి నేతలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.

అదేవిధంగా మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ గొప్ప విజ్ఞానవంతులు, మేధావి అని అన్నారు. 1965 భారత్--పాకిస్థాన్ యుద్ధ సమయంలో ఆయన ఇచ్చిన జై జవాన్.. జై కిసాన్ నినాదంతో దేశాన్ని ఐక్యంగా ఉంచారని అన్నారు. ప్రధానిగా లాల్ బహుదూర్ శాస్త్రి దేశానికి విశిష్ట సేవలు అందించారని గుర్తు చేశారు. మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, కుడా మాజీ చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను కార్యాచరణలో ఆచరించాలి

- ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించడమే మహనీయులకు నిజమైన నివాళి జిల్లా కలెక్టర్

మన మీ వార్త అక్టోబర్ 02 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





ప్రతి నిర్ణయంలో అట్టడుగు వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. సత్యం, అహింస, నైతికత ప్రభుత్వ ఉద్యోగుల పనితీరులో భాగం కావాలి సమయపాలనతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. ఘనంగా 157వ గాంధీ జయంతి, 122వ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను కార్యాచరణలో ఆచరించాలి అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో 157వ గాంధీ జయంతి, 122వ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జాతిపిత మహాత్మా గాంధీ, అలాగే భారతదేశ రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళు లర్పించారు. అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, జిల్లా అధికారులు, ఆయా శాఖల సిబ్బంది అందరూ పాల్గొని, జాతిపిత మహాత్మా గాంధీ, అలాగే భారతదేశ రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈరోజు గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి, అంతర్జాతీయ అహింసా దినోత్సవం, స్వచ్ఛ భారత్ దివస్ అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ప్రజా సమస్యల పరిష్కారంలో నిష్పక్షపాత విచారణ, అంతరాత్మకు అనుగుణంగా నిర్ణయం, సత్యం, అహింస వంటి విలువలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. చంపారన్ ఉద్యమం సందర్భంగా గాంధీజీ రైతుల సమస్యలను తెలుసుకునేందుకు స్వయంగా విచారణ చేపట్టి, వాస్తవాలను నిష్పక్షపాతంగా తెలుసుకునే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ అధికారులు కూడా ఏదైనా అంశంపై విచారణ చేపట్టినప్పుడు వాస్తవాలను ఉన్నది ఉన్నట్లుగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలను అనవసరంగా తిప్పడం కూడా ఒక రకమైన హింసే అని కలెక్టర్ అన్నారు. కార్యాలయ నిబంధనల ప్రకారం ఫైళ్లను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, ముఖ్యంగా దివ్యాంగులు, వితంతువులు, పేదలు వంటి వారు కార్యాలయాలకు వచ్చినప్పుడు వారి సమస్యలను సానుభూతితో, సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రజల పనులను అనవసరంగా ఆలస్యం చేయకుండా, వారికి అందుబాటులో ఉండే విధంగా కార్యాలయాల్లో సేవలు అందించాలన్నారు.

గాంధీజీ చెప్పిన 'తాలిస్మాన్' స్ఫూర్తితో అధికారులు ప్రతి నిర్ణయం తీసుకునే ముందు సమాజంలోని అత్యంత పేదలపై ఆ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందో ఆలోచించాలని కలెక్టర్ సూచించారు.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ప్రజా నమ్మకానికి ప్రతీక

ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం ప్రతి సంబంధిత అధికారి బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు, అక్రమాలు ఉంటే వాటిని గుర్తించి, తొలగించడం, రెవెన్యూ రికార్డులను సక్రమంగా నిర్వహించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆస్తులను రక్షించడం ద్వారా భవిష్యత్తులో పేదలకు భూమి, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి ప్రజా అవసరాలకు ఉపయోగపడే అవకాశాలను కాపాడినట్లవుతుందని అన్నారు.

ప్రజా సేవల్లో సమయపాలన, బాధ్యత అవసరం

ప్రతి శాఖాధికారి తన పరిధిలోని సిబ్బంది సమయానికి విధులకు హాజరవుతూ, వారికి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేలా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.

నైతిక విలువలు పాటించాలి

ప్రస్తుత కాలంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో దానిని బాధ్యతాయుతంగా, నైతిక విలువలకు అనుగుణంగా ఉపయోగించాలని కలెక్టర్ అన్నారు. సాంకేతికత మన పనిని సులభతరం చేయాలి కానీ, మానవ నిర్ణయ సామర్థ్యాన్ని పూర్తిగా భర్తీ చేసే స్థాయికి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి

గాంధీజీ ఆలోచనల్లో అట్టడుగు స్థాయి నుంచి పాలన, స్వయం పాలనకు ప్రత్యేక స్థానం ఉందని కలెక్టర్ తెలిపారు. 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు ప్రాధాన్యత పెరిగిందని, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

స్థానిక సంస్థల్లో ప్రజా నిధులను సరైన విధంగా వినియోగించి, ప్రజలకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించాలని, రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని, నిధుల దుర్వినియోగానికి తావులేకుండా చూడాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

గాంధీజీ పరిశుభ్రతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని కలెక్టర్ గుర్తు చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తడబ్బాలను వినియోగించాలని సూచించారు.

పరిశుభ్రమైన కార్యాలయ వాతావరణం ఉద్యోగులకే కాకుండా ప్రజలకు కూడా సానుకూల వాతావరణాన్ని కల్పిస్తుందని తెలిపారు.

లాల్ బహదూర్ శాస్త్రి నైతిక విలువలు ఆదర్శం

లాల్ బహదూర్ శాస్త్రి అత్యున్నత నైతిక విలువలకు ప్రతీకగా నిలిచారని లికలెక్టర్ అన్నారు. రైల్వే ప్రమాదం జరిగినప్పుడు రైల్వే మంత్రిగా నైతిక బాధ్యత వహిస్తూ, రాజీనామా చేసిన ఆయన ఆదర్శాన్ని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి వంటి మహనీయుల నైతిక విలువలను వ్యక్తిగత జీవితంతో పాటు ప్రభుత్వ పాలన, కార్యాలయ పనితీరులోనూ అమలు చేయాలన్నారు.

పేదవారి సమస్యను పరిష్కరించడం, వారికి సకాలంలో ప్రభుత్వ సేవలు అందించడం ద్వారా ఈ మహనీయులకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని వెల్లడించారు.

అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ విలువలు, సందేశాలు భారతదేశాన్నే కాకుండా ప్రపంచాన్ని సైతం ప్రభావితం చేసినవని అన్నారు. గాంధీజీ బోధించిన ముఖ్యమైన విలువల్లో అహింస, సర్వోదయం ప్రధానమైనవని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ మేలు జరగాలన్న సర్వోదయ భావన అన్ని తరాలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.

మన జీవితాల్లో గాంధేయ విలువలను ఆచరించడం ద్వారా వ్యక్తిగత జీవితంతో పాటు వృత్తి జీవితంలోనూ మంచి మార్పును తీసుకురావచ్చని అన్నారు.

మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలు, విలువలను మన జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు.

తదనంతరం 12వ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచి, మొత్తం 2 స్వర్ణ పతకాలు, 4 రజత పతకాలు సాధించారు.

అండర్--20 విభాగంలో జి. సునిత్ కుమార్ షాట్‌పుట్‌లో 14.97 మీటర్ల దూరంతో స్వర్ణ పతకం, హామర్ త్రోలో 48.88 మీటర్ల దూరంతో రజత పతకం సాధించారు. సునిత్ కుమార్ గతంలో పాండిచ్చేరిలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో షాట్‌పుట్‌లో కాంస్య పతకం సాధించిన జాతీయ స్థాయి క్రీడాకారుడిగా గుర్తింపు పొందారు.

అండర్--20 విభాగంలోనే ఎం. అక్షయ సింధు హామర్ త్రోలో 29.98 మీటర్ల దూరంతో స్వర్ణ పతకం, షాట్‌పుట్‌లో 10.27 మీటర్ల దూరంతో రజత పతకం సాధించారు. ఆమె జాతీయ స్థాయిలో షాట్‌పుట్‌లో నాలుగో స్థానంలో నిలిచిన క్రీడాకారిణిగా ప్రతిభ చాటారు.

అండర్--16 విభాగంలో ఎస్. సమన్విత షాట్‌పుట్‌లో 9.67 మీటర్ల దూరంతో రజత పతకం సాధించారు. జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన సమన్విత, చెన్నైలో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు.

అదే విధంగా టి. రంజిత్ కుమార్, కోచ్, హామర్ త్రోలో 38.92 మీటర్ల దూరంతో రజత పతకం సాధించారు.

ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా విజేతలను అభినందించి, శాలువాతో సత్కరించి, వారి ప్రతిభను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహ రావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు ఇక రిటైర్మెంటేనా?

**సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల భూదోపిడి ఆధారాలు చూపించలేదన్నదే బిఆర్ఎస్ నాయకుల బాదట**

**ముందున్నది మొసళ్ల పండగ**

**బిఆర్ఎస్ నాయకులకు ఎందుకంత తొందర**

**సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్** : సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ భారీ సక్సెస్ కావడంతో బిఆర్ఎస్ నాయకులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ముఖరంపురలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రాబోయే రోజుల్లో సిరిసిల్లను కాంగ్రెస్ గెలుచుకోవడం ఖాయం ఇక్కడి నుండి మంత్రి పదవి ఇస్తామని ప్రకటిస్తే బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ ను ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారని మొత్తం మీద భవిష్యత్తులో బిఆర్ఎస్ గెలిచే అవకాశం లేకున్నా ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులంతా కలిసి కేసీఆర్ ఇక రటైర్మెంటే అని చెప్పకనే చెప్పారని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.కేసీఆర్ అందుకే ఫాంహౌస్ లో నుండి బయటకు రావడం లేదని అన్నారు.ఒకవైపు బీఆర్ఎస్ నాయకుల భూదోపిడి పై విచారణ జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల మీటింగులో ఆధారాలు చూపించలేదని బిఆర్ఎస్ నాయకులు బాద పడుతున్నారని అన్నీ ఆధారాలు ప్రజల ముందు ఉంచుతారని ముందున్నది మొసళ్ల పండుగ బిఆర్ఎస్ నాయకులకు ఎందుకంత తొందర అని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..

పరకాల ప్రతినిధి మన మీ వార్త

రేగొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, భారతదేశ ప్రజలందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోలేపాక బిక్షపతి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ పూర్తి పేరు మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ అని, ఆయన 1869 అక్టోబర్ 2వ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని పోరుబందర్‌లో జన్మించారని తెలిపారు. చిన్నతనంలో హరిశ్చంద్ర, శ్రావణ కుమారుడు నాటకాల ద్వారా ఎంతో ప్రభావితులై సత్యం, నిజాయితీ వంటి విలువలను అలవర్చుకున్నారని పేర్కొన్నారు.

న్యాయవాద వృత్తిలో భాగంగా దక్షిణాఫ్రికాకు వెళ్లిన గాంధీజీ అక్కడ జాతి వివక్షను ఎదుర్కొన్నారని, రైలులో ప్రయాణిస్తున్న సమయంలో నల్లజాతీయుడనే కారణంతో అవమానించి రైలు నుంచి దింపివేశారని గుర్తుచేశారు. ఈ సంఘటన ఆయనలో పోరాట స్ఫూర్తిని రగిలించి, అక్కడి భారతీయుల హక్కుల కోసం సత్యాగ్రహ ఉద్యమానికి నాంది పలికిందని వివరించారు. అనంతరం భారతదేశానికి తిరిగి వచ్చిన గాంధీజీ, గోపాలకృష్ణ గోఖలే, బాలగంగాధర తిలక్ వంటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. సహాయ నిరాకరణ ఉద్యమం, విదేశీ వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి అనేక ఉద్యమాల ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి పలుమార్లు జైలు జీవితాన్ని అనుభవించారని పేర్కొన్నారు.



సత్యం, అహింస అనే మార్గాలను ఆయుధాలుగా చేసుకుని భారతదేశ స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ, 1948 జనవరి 30వ తేదీన నాథూరామ్ గాడ్సే చేతిలో హత్యకు గురయ్యారని తెలిపారు. శాంతి, అహింస, సత్యం వంటి ఉన్నత విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు మహాత్మా గాంధీ అని, ఆయన భారతీయుల హృదయాల్లో ఎప్పటికీ జాతిపితగా, మహాత్ముడిగా చిరస్థాయిగా నిలిచిపోతారని బిక్షపతి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రేగొండ పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి తెలంగాణ ఉద్యమకర్త జిల్లా నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోగుల చంద్రకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచి దుంపేటి పోషలు,కోలేపాక అఖిల్ మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర రథసారథి (కార్యదర్శి)గా మరోసారి పుట్ట లక్ష్మణ్ ఎన్నిక.

బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్02( మన మీ వార్త):-

అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్( 90వ వార్షికోత్సవాలు హన్మకొండ జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 28,29,30 తేదీల్లో ఘనంగా జరిగాయని, 28వ తేదీన జరిగిన భారీ విద్యార్థి ర్యాలీ దేశం మొత్తం విస్తృత చర్చ జరుగగా ,29,30 తేదీల్లో ఏఐఎస్ఎఫ్ 90 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం పోరాటాలు,విజయాలు, విద్యారంగ సమస్యలపై చర్చించడం జరిగిందని,30వ తేదీ న రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో రెండవ సారి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడ డివిజన్ కి చెందిన పుట్ట లక్ష్మణ్ ని ఎన్నుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయని , ఈ వార్షికోత్సవాల్లో విద్యారంగ సమస్యలపై చర్చించి , భవిష్యత్ కార్యచరణ రూపొందించుకున్నామని, దేశంలో రాష్ట్రంలో పాలకులు విద్యారంగాన్ని విస్మరిస్తున్నారని, బిజెపి ప్రభుత్వం విద్యా ప్రైవేటీకరణ, కాషాయీకరణకు కుట్ర చేస్తున్నదని, తెలంగాణ విభజన హామీల ప్రకారం రాష్ట్రానికి కేటాయించాల్సిన విద్యాసంస్థలను



కేటాయించకుండా తెలంగాణ పట్ల చిన్న చూపు చూస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, విద్యకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించకుండా, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి నియమించకుండా సీఎం రేవంత్ రెడ్డి తర్వాత విద్యాశాఖను పెట్టుకొని విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడని, రాష్ట్రంలో మద్యం షాపులను పెంచుతూ ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కుట్ర చేస్తున్నారని రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతం కోసం పోరాటాలు నిర్వహిస్తామని పుట్ట లక్ష్మణ్ తెలిపారు.

# సాంబారులో బొద్దింక.. సాయి దాబాలో కలకలం!

- టిఫిన్‌లో పురుగు కనిపించిందని సీనియర్ జర్నలిస్ట్ ఆరోపణ
- ఆహార భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు... దాబాపై తనిఖీలు చేయాలని డిమాండ్
- అమడబాకుల--పాలెం సాయి దాబాలపై మద్యం విక్రయ ఆరోపణలు,అధికారుల దృష్టికి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 2 మీ వార్త

కొత్తకోట న్యూస్ : అమడబాకులలోని సాయి దాబాలో సాంబారులో బొద్దింక కనిపించిందన్న ఘటన కలకలం రేపింది. అక్టోబర్ 2 ఉదయం టిఫిన్ చేసేందుకు దాబాకు వెళ్లిన కొత్తకోటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ధనుష్ దోశ ఆర్డర్ చేసినట్లు తెలిపారు. కొంత దోశ తిన్న అనంతరం సాంబారులో బొద్దింక కనిపించడంతో తాను షాక్‌కు గురైనట్లు పేర్కొన్నారు.సాంబారులో బొద్దింక ఉందని సప్లై చేస్తున్న సిబ్బందిని ప్రశ్నించగా, మరో కప్పు సాంబారు తీసుకురావాలా? అని సిబ్బంది సమాధానం ఇచ్చారని ధనుష్ ఆరోపించారు. బొద్దింక సాంబారులో ఉడికిపోయిందా? అని ప్రశ్నించగా, పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నట్టుగా సమాధానం ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ ఘటనతో దాబాలో ఆహార తయారీ, వంటగది పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే దాబా వంటగదిలో పరిశుభ్రత లోపాలు, నిల్వ చేసిన ఆహార పదార్థాల నాణ్యత, ఇతర ఆరోపణలు వాస్తవమా కాదా అన్నది సంబంధిత అధికారులు తనిఖీ చేసి నిర్ధారించాల్సి ఉంది.

**కిచెన్‌పై ఫుడ్ సేఫ్టీ తనిఖీలు ఎప్పుడు?**



సాంబారులో పురుగు కనిపించిందన్న ఫిర్యాదు నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే దాబాను తనిఖీ చేసి వంటగది పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, ముడి పదార్థాల నాణ్యత, వంట సామగ్రి శుభ్రత, పురుగుల నియంత్రణ చర్యలు తదితర అంశాలను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు బయటపడితే ఆహార భద్రతా చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో ఆరోపణలు నిర్ధారణ కాకముందే వాటిని వాస్తవాలుగా పరిగణించకుండా అధికారిక తనిఖీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**దాబాల్లో మద్యం విక్రయంపై ఆరోపణలు...**

ఇదిలా ఉండగా, జాతీయ రహదారి-44పై ఉన్న అమడబాకుల సాయి దాబా, పాలెం సాయి దాబాల్లో అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేకంగా తనిఖీ నిర్వహించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో నిర్ధారణ అయితే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా





జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు మద్యం విక్రయాల విషయంలో నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నది అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

**అధికారుల తనిఖీల కోసం ఎదురుచూపులు...**

ఒకవైపు సాంబారులో బొద్దింక కనిపించిందన్న ఆరోపణ.. మరోవైపు అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో అమడబాకుల, పాలెం సాయి దాబాలపై సంబంధిత శాఖలు సమగ్ర తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.ఆహార భద్రతా శాఖ, ఎక్సైజ్ శాఖ, అవసరమైతే ఇతర సంబంధిత అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచుతారా? నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే ఎలాంటి చర్యలు తీసుకుంటారు? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది...

## గాంధీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

- వనపర్తి గాంధీచౌక్‌లో మహాత్మా గాంధీకి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నివాళి
- గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 2 మీ వార్త



వనపర్తి న్యూస్ : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని వనపర్తి పట్టణంలోని గాంధీచౌక్‌లో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. యువత గాంధీజీ జీవితాన్ని, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు...

## శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గాన్ని సత్కరించిన పగడాల



పరకాల ప్రతినిధి మన మీ వార్త

పరకాల: పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఘనంగా సత్కరించారు.

ఆలయ నూతన చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావుతో పాటు నూతన పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి డా. పగడాల కాళీ ప్రసాద్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ఆలయ ఆధ్యాత్మిక ప్రాశస్త్యాన్ని మరింత పెంపొందించేలా పాలకవర్గం పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. జయంతి లాల్, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఎర్రం రామన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, బీజేపీ నాయకులు మేకల రాజా వీరు, మార్త రాజభద్రయ్య, బాసాని సోమరాజు, సాదా మధుకర్, ముత్యాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




పరకాల ప్రతినిధి మన మీ వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాయంపేట మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన 39 మంది లబ్ధిదారులకు 39,04,524 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అప్పులపాలు చేసినప్పటికీ, ప్రజా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమ పథకాలను కొనసాగిస్తోందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎల్ఓసీలను పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం , రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి,అధికారులు, పరకాల మార్కెట్ వైస్ చైర్మన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు,సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



పరకాల ప్రతినిధి మన మీ వార్త

భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ రేగొండ మండల అధ్యక్షులు పున్నం రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ అందించిన సేవలను, అహింసా మార్గంలో ఆయన సాగించిన పోరాటాన్ని నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, రేగొండ టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల బిక్షపతి, ముల్కనూరి బిక్షపతి, మైస బిక్షపతి, కొయ్యడ బిక్షపతి, నిమ్మల విజేందర్, మేకల రవికుమార్, కట్టంగూరు మనోహర్ రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, వానరాశి అంజి, ముద్దమల్ల రవి, నీరటి భద్రయ్య, జున్ను సదయ్య, కోసరి నరేందర్, ఆకుల రఘు, ఎండి ఫారుక్, కొలెపాక ప్రసంగి, సామల సురేందర్, మల్యాల రమేష్, రెంటాల వెంకటస్వామి, పల్నాటి శ్రీనివాస్, బండి శ్రీనివాస్, చిలువేరు సాంబయ్య, మంతెపూరి తిరుపతి, మైస సురేందర్, కొమ్మురాజు భాస్కర్‌లి తదితర మండల, జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మరియు ప్రస్తుత ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

మన మీ వార్త అక్టోబర్ 02 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహాత్మా గాంధీజీ ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏఓ పవన్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 80 వేలకు గణేశుని లడ్డును దక్కించుకున్న భాసంపల్లి శ్రీనివాస్ గౌడ్



**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (2):**

మండల కేంద్రమైన శివ్వంపేటలో హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రుల లడ్డు వేలం పాటలో గ్రామంలోని మొదటి అత్యధికంగా 85 వేలకు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ దక్కించుకున్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (2):**

ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లచ్చిరెడ్డిగూడెం శివారులో శుక్రవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గోమారం గ్రామానికి చెందిన మంచోళ్ల వెంకటేష్ (45) గుమ్మడిదల అడ్డా వద్ద ఉంటూ ప్లంబర్ హెల్పర్‌గా దినసరి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే కూలి పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై గోమారం గ్రామానికి తిరిగి వస్తుండగా లచ్చిరెడ్డిగూడెం ఎల్లమ్మ గుడి సమీపంలో ప్రమాదం జరిగింది.గుమ్మడిదల వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం వెంకటేష్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో వెంకటేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.మృతదేహాన్ని 108 వాహనంలో నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజె (ఐజెయు) జాతీయ కమిటీ ఆదేశానుసారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు



**మన మీ వార్త అక్టోబర్ 0 2 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

అక్టోబర్ 2, 2026 జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ కార్యాలయం ఎదుట ఉన్న విగ్రహానికి పూలమాల వేసిజర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జాతీయ కమిటీ తీర్మానం మేరకు నేడు "పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్" దినంగా పాటించాలన్న పిలువు లో భాగంగా ఈరోజు జిల్లా కమిటీ విజవంతంగా నిర్వహించింది.జరిగిన కార్యక్రమాన్ని వివరిస్తూ జాతీయ కౌన్సిల్ మెంబర్ సంగోజు రవి మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సదుపాయం, ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ స్థాయి వైద్యశాలలో ఉచిత వైద్యాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న ఇండ్లు ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా వరంగల్ తూర్పులో నిర్మాణం పూర్తయినప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయడంలో ప్రజాప్రతినిధులు అధికారులు వహిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వరంగల్ జిల్లా యూనియన్ అధ్యక్షులు శ్రీరామ్ రాంచందర్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న జర్నలిస్ట్ సమస్యలను తొలిగించే విదంగా జాతీయ, రాష్ట్ర నాయకుల అడుగులో అడుగు వేస్తూ జిల్లా కమిటీలు ముందుకు సాగుతున్నాయి అన్నారు. వరంగల్ జిల్లాలో అనేక సమస్యలతో సతమతమవుతున్న జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని అందులో భాగంగానే ఈరోజు జాతిపిత మహాత్మా గాంధీకి జర్నలిస్టుల సమస్యలపై లిఖితపూర్వకంగా రాసి వినతి పత్రం సమర్పించామన్నారు. సత్వరమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరించి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యుజె( ఐజేయు) జిల్లా అధ్యక్షులు శ్రీరాం రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, కోశాధికారి కొడాటి గోపాల కృష్ణ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు కందుల శ్రీధర్,ఉపాధ్యక్షులు జన్ను స్వామి, కూర్ణ వెంకటేశ్వర్లు, మహాదేవుని జగదీష్, సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్,చింతనూరి రాజు,బాధవత్ బాలాజీ, కార్యవర్గ సభ్యులు హుస్సేన్ పాషా,అక్రమ్,బాబర్, దేసు లక్ష్మణ్,కందుల శ్రీనివాస్,గాదె రవి,శీలం రమేష్, సీనియర్ జర్నలిస్ట్ పెరుమాండ్ల మధు,ఎండి సయాద్,సామల సూర్య ప్రకాష్, వలిషెట్టి సుధాకర్, తాడూరు గోపి కొలనుపాక కుమారస్వామి ఎలుగందుల అజయ్ చిన్నబాబు, చైతన్య సాజిద్ పాషా, నితీష్,అమీర్,చిట్టి బాబు,మురళి, రాజేందర్ తదితర జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## రణగొణ ధ్వనులతో దద్దరిల్లుతున్న డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాలు.!



**జవహర్ నగర్, అక్టోబర్ 2:(వార్త ప్రతినిధి)**

- డంపింగ్ యార్డ్ నుండి వెలవడుతున్న దుర్గంధపు వాసనను పీల్చుకోలేక నరకయాతనను అనుభవిస్తున్న లక్షలాది మంది ప్రజలు.!
- ఎన్జిటీ కోర్టు ఎన్ని సార్లు మొట్టికాయలు వేసినా.!
- దమ్మాయిగూడ జేఏసీ ఏళ్ల తరబడి అలుపెరుగని పోరాటం చేసినా.!
- జవహర్ నగర్ లోని ప్రజా సంఘాలు డంపింగ్ యార్డ్ ను తొలగించాలని ఎన్ని ఉద్యమాలు నడిపినా.!
- మల్కాజ్గిరి జోనల్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, అధికార పార్టీ జిల్లా అధ్యక్షులు పలు మార్లు చర్చలు జరిపినా.!
- చివరికి రాష్ట్ర ముఖ్యమంత్రే స్వయంగా రంగంలోకి దిగినా.!
- తగ్గేదే లేదంటూ మేరు పర్వతంలా ఎత్తుకు ఎదుగుతూ.!
- జడలమర్రిలా విస్తరిస్తున్నది ఈ ప్రాణాంతక రాంకీ డంపింగ్ యార్డ్.!
- ఓ సామాన్యుడా ఇంకా ఎవరొచ్చి రక్షిస్తారని నీ ఎదురుసూపు.!
- బతకలేక.. సావలేక.. ఇల్లిడిచి వెళ్లలేక.. ఏ జన్మల చేసుకున్న పాపమో.!
- ఈ మోసకారి నాయకుల మాయమాటలు నమ్మి అనుభవిస్తుంటి కదా నా ప్రారబ్ధమూ.!

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

- గృహప్రవేశాల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు
- అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి: ఎమ్మెల్యే

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 2 మీ వార్త**

వనపర్తి న్యూస్ : పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలోని 12వ వార్డు రాజనగరం వడ్డేగేరిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులను అభినందించారు.వడ్డేగేరికి చెందిన చెన్నమ్మ--రాజు, లక్ష్మీ--రాజు కుటుంబాల నూతన ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరై, లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించేందుకు సొంత ఇల్లు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. సొంతింట్లోకి అడుగుపెట్టిన రోజు ఆయా కుటుంబాల జీవితాల్లో చిరస్మరణీయంగా నిలుస్తుందని అన్నారు.



అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా స్థానికంగా మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నక్క రాణి రాజు, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి--ఎస్ఎల్ఎన్ రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, రాములు, రమేష్, అంజి, రామచంద్రితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు...

# జర్నలిస్టుల సమస్యలపై గాంధీచౌక్‌లో గళమెత్తిన మీడియా ప్రతినిధులు

- విధి నిర్వహణలో భద్రత.. సంక్షేమమే మా డిమాండ్
- అక్రిడిటేషన్‌తో పాటు వైద్య భద్రత కల్పించాలి... టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నిరసన
- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమగ్ర విధానం అవసరం
- టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్
- టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు డి.మాధవరావు ఆధ్వర్యంలో

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 2 మీ వార్త**







**వనపర్తి న్యూస్ :** జర్నలిస్టుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ డిమాండ్ చేశారు. జర్నలిస్టులు భయాందోళనలు లేకుండా విధులు నిర్వహించేలా అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఐజేయూ పిలుపు మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం వనపర్తి గాంధీచౌక్‌లో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు డి.మాధవరావు ఆధ్వర్యంలో, జిల్లా కార్యదర్శి బి.రాజు, పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్‌రాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మధుగౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రజా సమస్యలను సమాజం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని మధుగౌడ్ అన్నారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

**మీడియా రంగానికి సమగ్ర వ్యవస్థ అవసరం...**

ప్రస్తుత ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో విస్తృత అధికారాలతో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా రంగాల్లో చోటుచేసుకుంటున్న మార్పులు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసే వ్యవస్థ అవసరమన్నారు.విధి నిర్వహణలో జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, వేధింపులు చోటుచేసుకోకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

**వైద్య సేవలకు భరోసా కల్పించాలి...**

ఇటీవల అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసినప్పటికీ వాటిని హెల్త్ కార్డులతో అనుసంధానం చేయలేదని మధుగౌడ్ పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన జర్నలిస్టుకు హెల్త్ కార్డు అందించి, ప్రభుత్వ ఉద్యోగులకు అందుతున్న తరహాలో క్యాష్‌లెస్ వైద్య సేవలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు.ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లకు సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**పత్రికా స్వేచ్ఛకు రక్షణ కల్పించాలి...**

జిల్లా అధ్యక్షుడు డి.మాధవరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛకు కీలకమైన స్థానం ఉందన్నారు. జర్నలిస్టులు ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా విధులు నిర్వహించేందుకు ప్రభుత్వాలు అనుకూల వాతావరణం కల్పించాలని కోరారు.గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఇళ్ల స్థలాలు, ఇళ్లు, వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.

**మీడియా ఉద్యోగుల హక్కులకు ప్రాధాన్యం ఇవ్వాలి...**

జిల్లా కార్యదర్శి బి.రాజు మాట్లాడుతూ జర్నలిస్టులతో పాటు జర్నలిస్టేతర మీడియా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నూతన వేజ్‌బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, పని పరిస్థితుల మెరుగుదలకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు లేదా ఇళ్లు మంజూరు చేయడంతోపాటు వైద్య భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం యూనియన్ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జర్నలిస్టుల సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యంకు అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాసులు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఆంజనేయులు సాగర్, కార్యదర్శి నరసింహరాజు, పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్‌రాజ్, బిగ్ టీవీ అరుణ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రచార కార్యదర్శి ముంత రవి, వి6 ఈశ్వర్, 6 టీవీ ముక్తార్, 95 టీవీ విష్ణు, పీఆర్టీవీ చంద్రమౌళి, కార్యదర్శి అంజి, జిల్లా నాయకులు బాలస్వామి, రాములు, వెంకట్‌గౌడ్, మన్యం, నాకొండ యాదవ్, విజయ్, పికిలి రాము, రవికాంత్, కమల్ రెహ్మాన్, నస్రుద్దీన్, వహీద్, ఫారూఖ్ పటేల్, పరశురాముడు, బాలరాజు, ధనుష్, కుపేందర్ రెడ్డి, జి స్వామి,చాంద్ పాషా, నజీర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.వివిధ మండలాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, సుమారు 200 మంది జర్నలిస్టులు,కార్యక్రమానికి హాజరయ్యారు...

# స్వచ్ఛత ప్రతి పౌరుడి బాధ్యత

- గాంధీ జయంతి సందర్భంగా భాగ్యనగర్ జిల్లాలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం
- పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: భరత్ ప్రసాద్ పోతుగంటి
- గాంధీజీ ఆశయాలను ఆచరణలో చూపించడమే నిజమైన నివాళి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 2 మీ వార్త**









వనపర్తి జిల్లా న్యూస్ : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని భాగ్యనగర్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్ పోతుగంటి పాల్గొని స్వచ్ఛత కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్, కార్పొరేటర్ అరుణ రవీందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ కన్వీనర్ సెల్ అధ్యక్షుడు సుభాష్ చంద్ర, సురేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ప్రదీప్ తదితరులతో కలిసి భరత్ ప్రసాద్ పోతుగంటి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భరత్ ప్రసాద్ పోతుగంటి మాట్లాడుతూ.. స్వచ్ఛత అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదు.. ప్రతి పౌరుడి నిత్య బాధ్యత" అని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.మహాత్మా గాంధీ పరిశుభ్రతకు ఇచ్చిన ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. గాంధీజీ చూపిన పరిశుభ్రత, సేవాభావం, క్రమశిక్షణ, బాధ్యతాయుత పౌరసత్వం వంటి విలువలను నిత్యజీవితంలో పాటించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే పరిసరాల పరిశుభ్రత సాధ్యమవుతుందని తెలిపారు. ఇంటి నుంచి మొదలుకొని వీధులు, కాలనీలు, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు.పరిశుభ్రమైన పరిసరాలు--ఆరోగ్యకరమైన జీవనం--బాధ్యతాయుత పౌరసమాజం అనే లక్ష్యంతో ప్రజలు ముందుకు రావాలని భరత్ ప్రసాద్ పోతుగంటి పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా మహాత్మా గాంధీ ఆశయాలకు ఆచరణాత్మక నివాళి అర్పిస్తున్నామని పేర్కొన్నారు....

# గాంధీ జయంతి ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘన నివాళి

- సత్యం--అహింస--స్వచ్ఛత.. గాంధీ బాటలో నడవాలి
- గాంధీజీ సేవలను స్మరించుకున్న ఆర్యవైశ్య ప్రముఖులు
- స్వచ్ఛత నుంచి స్వయం ఉపాధి వరకు గాంధీ స్ఫూర్తితో ముందుకు
- పెద్ద ఎత్తున పాల్గొన్న ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి సంఘాల ప్రతినిధులు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 2 మీ వార్త





వనపర్తి జిల్లా న్యూస్ : మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రాము, ప్రధాన కార్యదర్శి ఎలిసెట్ల వెంకటేష్, వర్తక సంఘం అధ్యక్షుడు పాలాది సుమన్, యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకటేష్, మహిళా సంఘం ప్రతినిధి పిన్నం వసంతతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సత్యం, అహింస, స్వచ్ఛత, సేవాభావం, స్వదేశీ వంటి గాంధీజీ ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.గాంధీజీ జయంతిని కేవలం ఒక జ్ఞాపక దినంగా కాకుండా ఆయన ఆశయాలను ప్రజల జీవితాల్లో ఆచరణలో పెట్టే రోజుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు.అభివృద్ధితో పాటు సామాజిక సంక్షేమానికి ప్రాధాన్యం,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గాంధీజీ ఆశయాల్లోని స్వచ్ఛత, పేదల సంక్షేమం, స్వయం ఉపాధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తోందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.ప్రత్యేకంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం, సంప్రదాయ చేతివృత్తిదారుల కోసం పీఎం విశ్వకర్మ పథకం వంటి కార్యక్రమాలను వారు ప్రస్తావించారు. పీఎం విశ్వకర్మ పథకం 18 సంప్రదాయ వృత్తులకు శిక్షణ, టూల్‌కిట్ ప్రోత్సాహకం, మార్కెటింగ్ సహాయం, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహకాలతో పాటు గరిష్ఠంగా ?3 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తోంది.పేదలు, చిన్న వ్యాపారులు, సంప్రదాయ వృత్తులపై ఆధారపడే కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

**గాంధీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం...**

మహాత్మా గాంధీ చూపిన మార్గంలో స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన, బాధ్యతాయుత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి కేవలం ప్రభుత్వాల బాధ్యత కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, వాసవి వనిత, ఆర్యవైశ్య సంఘాలు, యువజన సంఘాల ప్రతినిధులు, ఇతర కుల సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహాత్మా గాంధీకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు...

# దొరల భూములు గుంజుకుని పేదలకు పంచుతాం

- 13.10 లక్షల ఎకరాలు ఏమయ్యాయి?
- బీసీలకు భూమి.. బడ్జెట్.. అధికారం కావాలి
- రెడ్లు, వెలమల ఆధిపత్యానికి కత్తెర వేస్తాం
- బీసీల ఓట్లతో అధికారం.. బీసీలకే ప్రాతినిధ్యం లేదా?
- బీసీల జనాభా లెక్కల్లో 20 లక్షల తేడా ఎందుకు?
- భూమి నుంచి రాజ్యాధికారం వరకు బీసీల వాటా కోసం పోరాటం
- మన భూమి.. మన హక్కు.. మన రాజ్యం' : తీన్మార్ మల్లన్న
- 2028లో బీసీ ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యం: తీన్మార్ మల్లన్న

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 2 మీ వార్త







**వనపర్తి జిల్లా /ఆత్మకూర్ మండలం న్యూస్ :** తెలంగాణలో బీసీలకు భూమి, విద్య, ఉద్యోగాలు, ఆర్థిక వనరులు, బడ్జెట్ నిధులు, రాజకీయ ప్రాతినిధ్యంలో న్యాయమైన వాటా దక్కాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. 2028లో బీసీ ప్రభుత్వం ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని ప్రకటించారు.ఆత్మకూర్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మల్లన్న మాట్లాడుతూ తెలంగాణలో బీసీల పరిస్థితిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలు ఎందుకు కూలీలుగా, పేదలుగా మిగిలిపోయారని ప్రశ్నించారు. బీసీలకు కేటాయిస్తున్న నిధులు పూర్తిస్థాయిలో ఖర్చవుతున్నాయా లేదా అనే దానిపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**13.10 లక్షల ఎకరాలు ఏమయ్యాయి?**

పూర్వపు వనపర్తి సంస్థానం పరిధిలో దొరల ఆధీనంలో ఉన్నట్లు పేర్కొన్న 13.10 లక్షల ఎకరాల భూముల పరిస్థితిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని మల్లన్న డిమాండ్ చేశారు. జాగీర్దారీ వ్యవస్థ రద్దు తర్వాత పేదలకు దక్కాల్సిన భూములు రికార్డుల మార్పులతో తిరిగి కొందరి చేతుల్లోకి వెళ్లాయని ఆరోపించారు.దొరల చేతుల్లోకి వెళ్లిన భూములను తిరిగి సాధించి పేదలకు పంచడమే మా పోరాటం" అని స్పష్టం చేశారు.

**బీసీలకు నిధులు.. ఖర్చు ఎంత?**

బీసీల కోసం భారీగా నిధులు కేటాయిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా, కేటాయింపులు--వాస్తవ ఖర్చుల మధ్య వ్యత్యాసం ఉందని మల్లన్న ఆరోపించారు. బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, స్టడీ సర్కిళ్లు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, బీసీ కార్పొరేషన్లకు కేటాయించిన నిధుల్లో పెద్ద మొత్తంలో ఖర్చు జరగలేదని పేర్కొన్నారు.బడ్జెట్‌లో బీసీల పేరుతో నిధులు చూపించడం కాదు.ఆ నిధులు బీసీలకే ఖర్చు చేయాలి" అని అన్నారు.బీసీల జనాభా లెక్కలపై ప్రశ్నలు,బీసీల జనాభా లెక్కల్లో వ్యత్యాసాలు ఉన్నాయని మల్లన్న ఆరోపించారు. బీసీల జనాభాను తగ్గించి చూపించారని పేర్కొంటూ దీనిపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.20 లక్షల మంది బీసీలు ఎక్కడికి వెళ్లారు? జనాభా లెక్కల్లో ఈ తేడా ఎందుకు?" అని ప్రశ్నించారు.

రాజకీయ ప్రాతినిధ్యం ఎక్కడ?బీసీల జనాభాకు అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం దక్కడం లేదని మల్లన్న అన్నారు. ముదిరాజులు, యాదవులు, వాల్మీకులు, పద్మశాలీలు, కురువలు, మున్నూరు కాపులు తదితర బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని డిమాండ్ చేశారు.కత్తెరతో ఆధిపత్యానికి ముగింపు" రెడ్లు, వెలమల ఆధిపత్యం కొనసాగుతోందని మల్లన్న విమర్శించారు. "కత్తెర గుర్తుతో రెడ్ల తోకలు కత్తిరిస్తాం" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి బీసీలకే రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా చేయడాన్ని ఇకపై సహించబోమన్నారు.మన భూమి.. మన హక్కు. మన రాజ్యం" అనే నినాదంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు ఐక్యంగా తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. భూమి, విద్య, ఉద్యోగాలు, బడ్జెట్, రాజకీయ అధికారం అన్నింటిలోనూ బీసీలకు న్యాయమైన వాటా సాధించడమే తమ లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# టీమ్ఇండియా కీలక మ్యాచ్‌లు రెండు 'గోల్డ్ మెడల్స్' వచ్చే ఛాన్స్

ఆసియా క్రీడల్లో శుక్రవారం భారత్?కు అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. ఒకటి, రెండు కాదు ఏకంగా ఆరు స్వర్ణ పతకాలు వచ్చాయి. అయితే రేపటి ఈవెంట్స్?లోనూ భారత్?కు మరో రెండు పసిడి పతకాలు వచ్చే అవకాశం ఉంది. పురుషుల క్రికెట్, పురుషుల హాకీ జట్లు గోల్డ్ మెడల్‌కు ఒక్క దూరంలో ఉన్నాయి. ఈ విభాగాల ఫైనల్స్‌లో మన అథ్లెట్లు పోటీపడాల్సి ఉంది. ఈ క్రమంలో భారత్‌కు ఛాన్స్?లు ఎలా ఉన్నాయో చూద్దాం!

**గోల్డ్ నిలబెట్టుకోవాలని!**

భారత క్రికెట్ జట్టు ఈ ఆసియా క్రీడల్లో డిఫెండింగ్ ఛాంపియన్?గా బరిలోకి దిగింది. అందుకు తగ్గట్లే రాణిస్తూ ఫైనల్?కు చేరింది. ఇక ఫైనల్?లో పాకిస్థాన్?ను ఢీ కొట్టనుండడం ఫ్యాన్స్?కు మరింత హై ఫీలింగ్ ఇస్తోంది. అయితే మన చిరకాల ప్రత్యర్థిని చిత్తు చేస్తూ ప్రతిష్ఠాత్మకమైన ఆసియా క్రీడల పసిడి పతకం అందుకోవడం కంటే భారత్?కు అద్భుతమై సందర్భం ఇంకోటి ఉండదు. దీంతో భారత్ మరోసారి ఛాంపియన్ ప్రదర్శన చేసి పాక్?ను ఓడించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. అయితే మ్యాచ్?కు ఆతిథ్యమిస్తున్న నిషిన్ మైదానం అంచనాలకు అందకుండా ఉంది. ఈ మైదానంలో పరుగులు రాబట్టడం అంత సులువేం కాదని సెమీఫైనల్ మ్యాచ్ చూశాక అర్థమవుతోంది. అందుకే బ్యాటింగ్?లో టాపార్డర్? రాణించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా అభిషేక్, తిలక్ వర్మ, శ్రేయస్ అయ్యర్?పై ఆశలు ఉన్నాయి. ఇక ఈ పిచ్? స్పిన్నర్లకు ఎక్కువగా అనుకూలిస్తుంది. దీంతో ఫైనల్?లో స్పిన్నర్లది కీలక పాత్ర ఉండొచ్చు. ఈ లెక్కన భారత్ స్పిన్ విభాగంలో బలంగా ఉండడం కలిసొచ్చే అంశం. ఇక సెమీఫైనల్?లో దిగిన జట్టుతోనే భారత్ ఫైనల్?లో ఆడే అవకాశం ఉంది.

మరోవైపు ప్రత్యర్థి పాకిస్థాన్?ను తేలిగ్గా తీసిపారేయడానికి లేదు. ఎందుకంటే ఇప్పుడున్న జట్టులో చాలామంది కొత్తవాళ్లు ఉన్నారు. వాళ్లు ఎలా ఆడతారు? బలాబలాలేంటి? అనే విషయాలపై మనోళ్లకు అనుభవం తక్కువ. పైగా బౌలర్లు బ్రార్ అహ్మద్, సుఫియాన్ మోకిమ్, సైమ్ అయూబ్, అరాఫత్ రూపంలో నాణ్యమైన ప్లేయర్లు ఉన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ఆడితే పాక్?ను ఓడించడం భారత్?కు పెద్ద కష్టమేమీ కాదు.

**హాకీ ఎప్పుడంటే?**

ఈ క్రీడల్లో పురుషుల హాకీ జట్టు ఓటమి అనేది లేకుండా వరుస విజయాలతో దూసుకెళ్తోంది. అలా అజేయంగా ఫైనల్? దాకా వచ్చింది. ఇప్పుడు ఫైనల్?లో మలేసియాను ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్?లో విజయం సాధించేందుకు భారత్?కు విజయావకాశాలు చాలా మెండుగా ఉన్నాయి. కెప్టెన్ హర్మన్?ప్రీత్ సింగ్, ఫార్వర్డ్ అభిషేక్, దిల్?ప్రీత్ సింగ్, మన్?ప్రీత్ సింగ్? టీమ్ఇండియాలో కీలక ప్లేయర్లు. అయితే మన ప్రత్యర్థి మలేసియా కూడా ఓటమి లేకుండా ఫైనల్?కు వచ్చింది. దీంతో ఆ జట్టును తేలిగ్గా తీసుకోకూడదు. మరి అటు క్రికెట్ అయినా, ఇటు హాకీ అయినా పూర్తి ఆత్మవిశ్వాసంతో బరిలో దిగి గోల్డ్ పట్టేయాలని ఆశిస్తూ, 'టీమ్ఇండియాకు ఆల్? ది బెస్ట్'.




క్రికెట్ మ్యాచ్? ఫైనల్- భారత్ ఞ పాకిస్థాన్ - మధ్యాహ్నం 1.30 గంటలకు హాకీ మ్యాచ్ ఫైనల్- భారత్ ఞ మలేసియా- మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ రెండు జట్లు కూడా 2023 హంగ్జౌ ఆసియా క్రీడల్లో గోల్డ్ సాధించాయి. ఇప్పుడు మరోసారి పసిడి ముద్దాడాలని ఆశిస్తున్నాయి

## వైద్యుల టీమ్ వర్క్‌తో మూడు ప్రాణాలకు పునర్జన్మ..

భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో విజయవంతమైన సిజేరియన్

సకాలంలో స్పందించిన వైద్యులు,

108 సిబ్బందికి సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి అభినందనలు

**భద్రాద్రి కొత్తగూడెం** అర్ధరాత్రి వేళలో ఎదురైన అత్యవసర ప్రసవ పరిస్థితిలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, 108 సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి తల్లి, శిశువుల ప్రాణాలను కాపాడేందుకు చేసిన కృషి అభినందనీయమని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి పేర్కొన్నారు.మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని విప్పలగుంపు గ్రామానికి చెందిన బాడిషా భీమా, భర్త రమేష్ గర్భిణిగా మణుగూరు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో మొదటి శిశువు సాధారణ ప్రసవం ద్వారా జన్మించినట్లు తెలిపారు.అయితే రెండో శిశువు ప్రసవం విషయంలో పరిస్థితి క్లిష్టంగా మారడంతో వైద్యులు అప్రమత్తమయ్యారు. సమయం వృథా చేయకుండా మెరుగైన అత్యవసర వైద్య సేవల కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించాల్సిన అవసరాన్ని గుర్తించారు.రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో మణుగూరు 100 పడకల ఆసుపత్రి నుంచి 108 అత్యవసర వాహనం ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి గర్భిణిని తరలించారు.అర్ధరాత్రి సమయంలో అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని 108 సిబ్బంది వేగంగా స్పందించడంతో పాటు, భద్రాచలం వైద్య బృందం కూడా ముందస్తు సమన్వయంతో చికిత్సకు సిద్ధమైనట్లు కర్నే రవి తెలిపారు.భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో వైద్య బృందం పరిస్థితిని పరిశీలించి అత్యవసరంగా సిజేరియన్ నిర్వహించినట్లు తెలిపారు. తద్వారా తల్లి, రెండో శిశువుకు అవసరమైన వైద్య చికిత్స అందించగలిగారని పేర్కొన్నారు.ఒకవైపు మొదటి శిశువు జననం, మరోవైపు రెండో శిశువు కోసం అత్యవసర వైద్య చర్యలు అవసరమైన సమయంలో వైద్యుల మధ్య జరిగిన సమన్వయం కీలకంగా మారిందని ఆయన అన్నారు.మణుగూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముడిగొండ రామకృష్ణ, స్రవంతి సిస్టర్‌తో పాటు మణుగూరు, భద్రాచలం వైద్య సిబ్బంది తీసుకున్న సకాల నిర్ణయాలు అభినందనీయమని కర్నే రవి పేర్కొన్నారు.అత్యవసర సమయంలో 108 సిబ్బంది అందించిన సేవలు కూడా ప్రత్యేకంగా ప్రశంసించదగ్గవని అన్నారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే గర్భిణులకు అత్యవసర సమయంలో 108 సేవలు ఎంతో కీలకంగా నిలుస్తున్నాయని తెలిపారు."ఒక్క క్షణం ఆలస్యం జరిగినా పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉన్న సమయంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, 108 బృందం సమన్వయంతో స్పందించడం అభినందనీయం" అని కర్నే రవి అన్నారు.ప్రాణాపాయ పరిస్థితుల్లో వైద్య సేవలు అందించే ప్రతి వైద్యుడు, నర్సు, అత్యవసర వాహన సిబ్బంది సేవలను సమాజం గుర్తించి గౌరవించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ మల్లేష్, మణుగూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ, స్రవంతి సిస్టర్, 108 సిబ్బందికి సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వైద్యుల సమన్వయం.. 108 సేవల వేగం.. సకాలంలో చికిత్స ఒక కుటుంబానికి ఆనందాన్ని అందించాయి.

## గాంధీజీ స్ఫూర్తితో ముందుకు సాగుదాం: కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్** శాంతి, అహింస మార్గాలను ఆయుధాలుగా చేసుకొని దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. శుక్రవారం గాంధీ జయంతి పురస్కరించుకొని మంచిర్యాల చౌరస్తా సమీపంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం కోసం.. ఆయన చూపిన బాటలో అందరం నడుద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో స్పెషల్ టెట్ నోటిఫికేషన్ విడుదల..

**అభ్యర్థులకు ముఖ్యమైన తేదీలివే**

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రస్తుతం విధుల్లో కొనసాగుతున్న ఇన్ సర్వీస్ టీచర్లకు ముఖ్యమైన అప్డేట్ వచ్చింది. వీరి కోసం ప్రత్యేకంగా నిర్వహించే 'టెట్-2' పరీక్షకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్షకు అర్హులైన టీచర్ల నుంచి ఈ అక్టోబర్ 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్లను స్వీకరించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు, టెట్ కమిటీ ఛైర్మన్ నవీన్ నికోలస్ గురువారం అధికారిక ప్రకటన విడుదల చేశారు.పాఠశాల విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. టెట్ ఆన్‌లైన్ పరీక్షలను నవంబరు 16 నుంచి 21వ తేదీ వరకు వేర్వేరు విడతల్లో నిర్వహించనున్నారు. ఈ స్పెషల్ టెట్ ఫలితాలను డిసెంబరు 9 నుంచి 11వ తేదీల మధ్య విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో రెగ్యులర్ విధానంలో విధులు నిర్వహిస్తున్న టీచర్లు తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే 2028 ఆగస్టు నాటికి టెట్ ఉత్తీర్ణత సాధించడం తప్పనిసరి అని సుప్రీం కోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలోనే పాఠశాల విద్యాశాఖ ప్రత్యేకంగా ఇన్ సర్వీస్ టీచర్ల కోసం ఈ స్పెషల్ టెట్ పరీక్షను నిర్వహిస్తోంది.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షల షెడ్యూల్ 2026 వచ్చేసిందోచ్.

హైదరాబాద్, అక్టోబరు 2, (న్యూస్ పల్స్)

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ 2026 నవంబర్, డిసెంబర్ నెలల్లో నిర్వహించనున్న పలు కీలక ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించిన తాత్కాలిక షెడ్యూల్‌ను విడుదల చేసింది. జూనియర్ ఇంజినీర్ (ఏఇ), దిల్లీ పోలీసు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (అంఖఈ) సబ్-ఇన్‌స్పెక్టర్ , కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవెల్ పరీక్షలు ఈ షెడ్యూల్‌లో ఉన్నాయి.నవంబర్‌లో జూనియర్ ఇంజినీర్ పరీక్ష: ూూఅ జూనియర్ ఇంజినీర్ ఎగ్జామినేషన్-2026 పేపర్-1 పరీక్షలను నవంబర్ 2 నుంచి 6 వరకు నిర్వహించనుంది. ఈ పరీక్ష కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో జరుగుతుంది. ఇంజినీరింగ్ విభాగాల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరవుతారు.నవంబర్ 20 నుంచి ూఎ పరీక్షలు: ఢిల్లీ పోలీసు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్ (ూఎ) నియామక పరీక్షలను నవంబర్ 20 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్లు ూూఅ తెలిపింది. ఈ పరీక్ష కూడా కంప్యూటర్ ఆధారిత విధానంలోనే జరుగుతుంది.నవంబర్ 30 నుంచి అఊూఒ పరీక్ష: ఇక 10+2 అర్హతతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే కంబైన్డ్ హయ్యర్ సెకండరీ టైర్-1 పరీక్షలు నవంబర్ 30 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు జరగనున్నాయి. పోస్టులు, పరీక్షా కేంద్రాలు, షిఫ్టులు తదితర వివరాలను ూూఅ తదుపరి దశలో వెల్లడించనుంది.

**అభ్యర్థులు ఏం చేయాలి?**

ఇది తాత్కాలిక షెడ్యూల్ మాత్రమే కావడంతో పరీక్ష తేదీల్లో మార్పులు ఉండే అవకాశం ఉంది. అభ్యర్థులు పరీక్షకు సంబంధించిన తాజా ప్రకటనలు, అడ్మిట్ కార్డులు/ హాల్‌టికెట్లు, పరీక్షా కేంద్రాల వివరాలు, తేదీల మార్పు వంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలి. అధికారిక సమాచారం కోసం అభ్యర్థులు ూూఅ అధికారిక వెబ్‌సైట్ బబఞ.ఐనీల.తినిను క్రమం తప్పకుండా సందర్శించాలని కమిషన్ సూచించింది.

## మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ జాయింట్‌గా 'కామన్ మొబిలిటీ పాస్'ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారికంగా ప్రారంభించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. క్యూఆర్ పరిధిలోని ప్రయాణికులకు ఎటువంటి అంతరాయం లేకుండా సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే ఈ కామన్ పాస్ ప్రధాన ఉద్దేశం. ఒకే ఒక్క పాస్ సహాయంతో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నడిచే అన్ని రకాల ఆర్టీసీ సిటీ బస్సుల్లో (పుష్పక్ మినహా), అలాగే మెట్రో రైళ్లలో ప్రయాణించవచ్చు. ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రభుత్వం రోజువారీ, నెలవారీ పాస్‌లను అందుబాటులోకి తెచ్చింది. రోజువారీ ఉమ్మడి పాస్- దీని ధర రూ. 400గా నిర్ణయించారు.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై నిర్మాణ పనులు

# రహదారులపైనే సగం గడిచిపోతున్న 'లాంగ్ వీకెండ్'!




వారాంతపు రోజులు, వరుస సెలవులు వచ్చినప్పుడు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. వాహనాల రద్దీ పెరగడంతో పాటు హైవేపై బ్లాక్‌స్పాట్లలో అండర్‌పాస్ వంతెనలు, సర్వీసు రోడ్ల నిర్మాణాల్లో జరుగుతున్న జాప్యమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. యాదాద్రి-భువనగిరి జిల్లా దండుమల్కాపురం పరిధిలో గుంతలుగా మారిన టోల్ రోడ్డును పూర్తిగా తొలగించి కొత్తగా తారు వేస్తున్నారు. ఇక్కడ రోడ్డు పనులు జరగుతున్న నేపథ్యంలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్నాయి. శుక్రవారం గాంధీ జయంతి, శని, ఆదివారాలు సెలవు కావడంతో గురువారం సాయంత్రం నుంచే భాగ్యనగర వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. వాహనాలను సర్వీస్ రోడ్డు మీదుగా పంపించడం, వాహనాలు అకస్మాత్తుగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ తరచూ కిలోమీటర్ల పొడవున నిలిచిపోతుంది.

**కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు**

హైదరాబాద్ – విజయవాడ హైవేపై గురువారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. వరుసగా మూడు రోజులు సెలవుల నేపథ్యంలో ప్రజలు సొంతూళ్లకు ప్రయాణమవగా, హైవే వెంట రోడ్డు పనులు జరుగుతుండటంతో రద్దీ పెరిగింది. చౌటుప్పల్ మండల పరిధిలోని తూప్రాన్ పేట – కొయ్యలగూడెం మధ్య భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ఆ ప్రాంతంలో ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ నెమ్మదిగా ముందుకు కదిలింది.

**ఒకే రోడ్డుపై ఎదురెదురుగా వాహనాలు**

తూప్రాన్‌పేట నుంచి బొర్రలగూడెం వరకు నేషనల్ హైవేపై తారు వేసే పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి విజయవాడ ప్రయాణించే వాహనాలు హైదరాబాద్ వైపు ప్రయాణించే రోడ్డులోనే మళ్లించారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారింది. ఈ రహదారిపై రోజుకు దాదాపుగా 40 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విజయవాడ వైపు వెళ్లే రహదారిపై నిర్మాణ పనులు జరుగుతుండటంతో అటువైపు వెళ్లే 20 వేల వాహనాలను దారి మళ్లించడంతో రద్దీ ఏర్పడింది.

**వీలైనంత వేగంగా పరిష్కరించాలి**

హైదరాబాద్ వైపు వెళ్లే రోడ్డు పైనే తాత్కాలిక బారికేడ్లను ఏర్పాటు చేసి విజయవాడ వైపునకు కూడా ఎదురెదురుగా వాహనాలను నడిపిస్తున్నారు. ఈ రోడ్డు సరిపోకపోవడంతో తూప్రాన్‌పేట నుంచి బొర్రలగూడెం వరకు నాలుగు కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు గంటన్నరకు పైగా సమయం పడుతోంది. చౌటుప్పల్ పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండడంతో ఇక్కడ సైతం ట్రాఫిక్ రద్దీ కొనసాగుతోంది. నిర్మాణ పనులు వేగవంతం చేసి ట్రాఫిక్ సమస్యను వీలైనంత వేగంగా పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

## రాష్ట్రంలో ఆటో ఛార్జీలు పెంపు

# కనీస ఛార్జీ రూ.30, ఆపై కిలోమీటర్‌కు రూ.14



తెలంగాణలో ఆటో ఛార్జీలు పెంచుతూ రవాణాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. సుమారు పన్నెండేళ్ల తర్వాత ఆటోచార్జీలు పెరిగాయి. 1.6 కి.మీ. వరకు ఆటో కనీస ఛార్జ్ రూ.30 గా ఉండనుంది. కనీస ఛార్జ్ తర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ.14 వసూలు చేయనున్నారు. ప్రతి నిమిషానికి ఆటో డిటెన్షన్ ఛార్జీలు 75 పైసలుగా నిర్ణయించారు. అర్హత ఉన్న ప్రతి లగేజీ ప్యాకేజీకి ఛార్జీ 25 పైసల నుంచి 50 పైసలకు పెంచారు. గరిష్ఠ లగేజీ పరిమితి 100 కిలోలుగానే కొనసాగించారు. రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 5 వరకు ఒకటిన్నర శాతం అదనపు ఛార్జీలు వసూలు చేసేందుకు అనుమతి ఇచ్చారు. మూడు నెలల్లోపు డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రవాణా శాఖ ఉత్తర్వులు జారీచేసింది.

అసలేం జరిగిందంటే

ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఆగస్టు 23 నుంచి బంద చేయాలని రాష్ట్ర ఆటో, యాప్ ఆధారిత రవాణా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ గతంలో వెల్లడించింది. దీంతో ఆగస్టు 22వ తేదీన కార్మికులతో ప్రభుత్వం సుదీర్ఘ చర్చలు జరిపింది. ప్రభుత్వం తరఫున రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్?, అధికారులు చర్చల్లో పాల్గొన్నారు. ఆటో కార్మికుల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలను కొనుగోలు చేయనుందనే వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. మంత్రి హామీతో బంద్ విరమించిన కార్మికులు, వారి ప్రతిపాదనలను రవాణా శాఖకు పంపారు. దీనిపై ఏర్పాటైన అధికారుల కమిటీ ఛార్జీల పెంపుపై సెప్టెంబర్ నెలలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

**2014 తరువాతే మళ్లీ ఇప్పుడే**

కమిటీ నివేదిక ప్రకారం ఆటో చార్జీలను పెంచుతూ రవాణాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆటో చార్జీల పెంపుపై రవాణాశాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ జీవో విడుదల చేశారు. సవరించిన చార్జీల ప్రకారం... మీటర్ల రీసెట్టింగ్‌కు 3 నెలల గడువు ఇచ్చినట్లు రవాణాశాఖ స్పష్టం చేసింది. పెరిగిన ఇంధనం, వాహన నిర్వహణ, ఇన్సూరెన్స్, ఇతర నిర్వహణ ఖర్చుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఆటో డ్రైవర్లకు సముచిత ఆదాయం కల్పించడంతో పాటు ప్రయాణికులకు భారం కాకుండా ఛార్జీల సవరణ చేసినట్లు రవాణాశాఖ వెల్లడించింది. 2014 తర్వాత తొలిసారిగా ఆటో ఛార్జీల సవరణ చేశారు. ఆటోవాలాలు, యూనియన్ల విజ్ఞప్తి మేరకు చార్జీల సవరణ చేసినట్లు రవాణాశాఖ ప్రకటించింది.

## మందులపై ఇష్టారీతిన ఎమ్మార్పీ రేట్లు

# కొనలేక రోగులకు తప్పని ఇక్కట్లు



మెడికల్ షాప్ నిర్వాహకులు గరిష్ఠ చిల్లర ధర(ఎమ్మార్పీ)ను అడ్డం పెట్టుకొని మందులను ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముతున్నారు. రోగుల అవసరాన్ని ఆసరాగా తీసుకొని పావలా పైసల కన్నా తక్కువకు దొరికే మందులను కూడా రూపాయిగా ధర ముద్రించి రోగులకు కట్టబెడుతూ వారి క్యాష్? కౌంటర్లు నింపుకుంటున్నారు. ఇటీవల ఈ తరహా ఉదంతాలు రాష్ట్రవ్యాప్తంగా వెలుగుచూస్తున్నాయి. ఎమ్మార్పీపై నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా విక్రయిస్తూ పేదవాళ్ల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

**ఇటీవల వెలుగుచూసిన పలు ఘటనలివి**

వనపర్తి జిల్లాలోని పెబ్బేరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన వృద్ధుడికి క్యాన్సర్ వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం అతన్ని హైదరాబాద్ తీసుకెళ్లారు. రోజువారీ మందుల కోసం నెలకు రూ.27 వేలు ఖర్చు అవుతున్నాయి. ఈ క్రమంలో ఓ మెడికల్ ఏజెన్సీని సంప్రదించగా అవే మందులు రూ.7 వేలకే లభించాయి. అయితే వారికి తెలిసిన ఓ మెడికల్ రిటైలర్ అవే మందులను కేవలం రూ.5 వేలకు కూడా అందించడం గమనార్హం.

వనపర్తి పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ప్రైవేట్ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోగా డాక్టర్ 15 రోజులపాటు మందులు వినియోగించాలని సూచించారు. అదే హాస్పిటల్? ఫార్మసీలో వైద్యుడు సూచించిన మాత్రలకు రూ.5 వేలు అవుతుందని చెప్పారు. కానీ వేరే కంపెనీ తయారు చేసిన అవే మందులు ఓ జెనరిక్ మందుల దుకాణంలో రూ.500కే లభించాయి.

**ఎక్కువ ధరలు ముద్రించి గోల్‌మాల్**

మందుల అమ్మకాలలో అధిక లాభాల కారణంగా ప్రైవేట్ హాస్పిటళ్లు, నర్సింగ్ హోమ్‌లు, పాలిక్లినిక్‌లు చాలా వరకు సొంత ఫార్మసీలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. పలు ఫార్మా కంపెనీలు మందుల ఎమ్మార్పీలను అధికంగా ముద్రించి వాటిని ఏజెన్సీలకు రాయితీపై సరఫరా చేస్తున్నాయి. ఆ తర్వాత ఈ ఏజెన్సీలు అవే మందులను ప్రైవేట్ ఆసుపత్రులకు తక్కువ ధరలకు అందిస్తాయి. అయితే ప్రైవేట్ ఆసుపత్రులు తమ సొంత మెడికల్? షాపుల్లో కొన్ని నిర్దిష్ట బ్రాండ్ల మందులను నిల్వ చేస్తాయి. ఈ బ్రాండ్లు బయట అంత తేలికగా లభించవు. దీంతో రోగులు మరో గత్యంతరం లేక అక్కడే ఔషధాలు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ప్రైవేట్ హాస్పిటళ్లలోని డాక్టర్లు రాసిన మందుల గురించి తెలుసుకొని పలు ఫార్మసీల నిర్వాహకులు అవే మందులకు ప్రత్యామ్నాయ బ్రాండ్లను నిల్వ చేస్తున్నారు. వాటిని 10 నుంచి 15 శాతం వరకు రాయితీలను అందిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి సంబంధించిన మెడికల్? దుకాణంలో డిస్కౌంట్లు ఇవ్వకపోవడం, కంపెనీ వేరైనప్పటికీ మెడిసిన్? ఒకటేనని భావించి కొందరు బయటి దుకాణాల నుంచి కొనడానికి మొగ్గు చూపుతున్నారు. ఎమ్మార్పీ మీద ఎలాంటి నియంత్రణలూ లేకపోవడంతో మెడికల్ షాపుల యజమానులు జోరుగా వ్యాపారం చేస్తున్నారు.

## డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్లు

-మొదటిపేజీ తరువాయి

రూ.4 కోట్ల చెక్కును అందించింది. జున్నార్ సోలార్ సిస్టమ్స్ సీఎండీ శేఖర్‌రెడ్డి, సీఈవో అనిల్‌బాబు, చైన్? ల్యాబ్స్ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు.

**క్యాలరీలను లెక్కించడానికి యాప్ వినియోగించాలి**

సెంట్రలైజ్డ్ కిచెన్లన్నింటినీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి తెలిపారు. ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల క్యాలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయాలన్నారు. బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని సీఎం తెలిపారు. విద్యార్థులు కిచెన్లను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని, ఇది శాశ్వతంగా కొనసాగే కార్యక్రమం అయినందువల్ల అధికారులు అత్యంత జాగ్రత్త వహించాలని సీఎం రేవంత్?రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నమోదు చేయాలని సీఎం రేవంత్? అధికారులకు సూచించారు. విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనకు గాంధీజీ ఆశయాలే కీలకం

-మొదటిపేజీ తరువాయి

ప్రజా పాలనకు ఆయన ఆశయాలే కీలకమని వివరించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో శాంతి, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని సీఎం ట్వీట్ చేశారు. గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ సంస్థ నేతృత్వంలో ఎల్బీ స్టేడియంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 1157 చరకాలను గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ సంస్థ ప్రదర్శించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్ వెంకటస్వామి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ హాజరయ్యారు. ?గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్?ను ప్రత్యేకంగా పరిశీలించారు.

**అసమానతలు లేని సమాజ నిర్మాణం**

సత్యాగ్రహ ఉద్యమం ద్వారా గాంధీ స్వాతంత్ర్యం సాధించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు లేని సమాజం నిర్మించాలని గాంధీ చెప్పారన్న ఆయన, 1924లో అస్పృశ్యతపై గాంధీ నిర్ణయం స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని మార్చినట్లు తెలిపారు. హరిజన ఉద్ధరణ పేరుతో సమాజానికి దూరంగా ఉన్న జాతులను ఏకం చేశారని చెప్పారు. హిందూ-ముస్లిం భాయీభాయీ అని ఉద్యమంలోకి తీసుకువచ్చారని, జాతీయ ఉద్యమంతో బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. బాపూజీ ఉద్యమం గురించి తెలియని వారు దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. గాంధీజీని తక్కువ చేసి చూడాలనే ఆలోచనను బీజేపీ నేతలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు గాంధీ భవన్‌లోనూ మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు కాంగ్రెస్? నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**కేసీఆర్ నివాళులు**

జాతిపిత మహాత్మా గాంధీకి బీఆర్?ఎస్? అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నివాళులు అర్పించారు. సహనంతో కూడిన ప్రజాస్వామిక పోరాటాల ద్వారా సామాజిక మార్పు సాధించడమే గాంధీజీ ఆశయమని అన్నారు. విద్వేషపూరిత పాలనా పద్ధతులను విడనాడి శాంతి సౌభ్రాతృత్వాలను నెలకొల్పడమే గాంధీజీకి మనం అందిం?చే ఘన నివాళి అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ అనుసరించిన ప్రజాస్వామిక శాంతియుత పోరాట కార్యాచరణ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తనకు స్ఫూర్తిగా నిలిచిందని చెప్పారు. తెలంగాణ సాధన కోసం తాను ఒంటరిగా ముందడుగు వేసిన నాటి నుంచి నేటి వరకు ఎన్ని కష్టాలొచ్చినా స్థిత ప్రజ్ఞతతో అనుసరిస్తున్న కార్యాచరణలో గాంధీజీ స్ఫూర్తి ఇమిడి ఉందని కేసీఆర్? తెలిపారు.

## వివక్ష లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కొనియాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గాంధీజీ చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వం పయనిస్తోందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులందరికీ అంత ర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉద్దేశంతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల'ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వివక్షకు తావులేని సమసమాజ నిర్మాణమే ప్రజా పాలన అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## నామమాత్రంగానే స్పందన

-మొదటిపేజీ తరువాయి

భాగంగా ఏఎస్‌డీడీ (మృతి చెందిన, చిరునామాలో సంబంధిత వ్యక్తులు లేకపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన, డూప్లికేట్) వంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం 73.39 లక్షల మంది ఓట్లను తొలగించిన విషయం తెలిసిందే. ఆ ఓట్లలో చాలా వరకు ఎలాంటి విచారణ లేకుండా ఏఎస్‌డీడీ జాబితాలో చేర్చి, వారిని జాబితా నుంచి తొలగించారనే ఆరోపణలు వచ్చాయి. రాజకీయ పార్టీలు కూడా ఓట్ల తొలగింపు అంశంపై పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తం చేశాయి.

**క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నం**

ఇలాంటి పరిస్థితులు ఎదురైన నేపథ్యంలో మళ్లీ ఫారం-6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికల అధికారులు పిలుపునిచ్చారు. అయితే ఓటర్ల జాబితా నుంచి తొలగిన వ్యక్తులంతా పెద్ద మొత్తంగా దరఖాస్తులు నమోదు చేసుకుంటారని ఎన్నికల అధికారులు భావించారు. కాగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. నిజానికి ఈ నెల 7 వరకు మాత్రమే ఫారం- 6, 7, 8 దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంది. అయితే గాంధీ జయంతి, వారాంతం సెలవులు పోనూ మిగతా మూడు, నాలుగు రోజుల్లో భారీ ఎత్తున దరఖాస్తులు వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.

**ఫారం-6కు 4.43 లక్షల దరఖాస్తులు**

దీనిలో ముఖ్యంగా ఫారం-6కు గురువారం వరకు 4.43 లక్షల దరఖాస్తులు అందాయి. వాస్తవానికి ఫారం- 6 నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయని ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు అంచనా వేశాయి. అయితే ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో దరఖాస్తులు నమోదు కాలేదు. ఎన్నికల అధికారులు ఫారం-6 పత్రాలను అందుబాటులో ఉంచకపోడవం కూడా దీనికి కారణమని ఆరోపణలు వస్తున్నాయి. బీఎల్‌వోల వద్దకు వెళ్లి ఫారం-6 పత్రాలు అడిగితే తమ వద్ద లేవంటూ వారు సమాధానం ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఉచిత సలహా ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదులో ఇబ్బందులు తలెత్తుతుండటంతో అనేక మంది కొత్తగా ఓటరు నమోదుకు ఆసక్తి చూపడం లేదని రాష్ట్రంలోని పలు పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. ఫారం-7 ద్వారా 28,753 దరఖాస్తులు అందాయి. ముసాయిదా జాబితాలో ఉన్న ఏ ఓటరు మీదనైనా అనుమానం ఉంటే తొలగించేందుకు ఫారం-7 ద్వారా ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎన్నికల అధికారులు ఫారం- 8 ద్వారా 3.35 లక్షల దరఖాస్తులు అందుకున్నారు. పేరులో సవరణ, చిరునామాలో మార్పులు వంటి వాటికి ఈ పత్రం ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

**గడువు పొడిగించే ఉద్దేశం లేదు**

సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా రాష్ట్రంలో 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. ఎన్నికల కమిషన్ సర్‌లో కొన్ని మార్పులు చేసిందన్నారు. సర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాల్లో ఫామ్-6తో పాటు డిక్లరేషన్ తీసుకోవాలని ఈసీ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సర్? నోటీసులు అందిన వారి వద్దకే బీఎల్‌వోలు వెళ్లి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటారని సుదర్శన్? రెడ్డి తెలిపారు. నోటీసులు అందిన కుటుంబసభ్యులు అందరూ ఉండాల్సిన అవసరం లేదని, ఒకరు వివరాలు ఇస్తే సరిపోతుందని వివరించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈసీ ఈ మార్పులు చేసిందని చెప్పారు.

# హాలీవుడ్ రేంజ్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్'.. గూస్‌బంప్స్ తెప్పించే మూడు యాక్షన్ బ్లాక్స్!

టాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-ఇండియా చిత్రం 'డ్రాగన్'. యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ప్రశాంత్ నీల్ సినిమాలంటేనే విజువల్ వండర్స్, ఎమోషనల్ డెప్త్ మరియు గూస్‌బంప్స్ తెప్పించే యాక్షన్ ఎపిసోడ్స్ ప్రధాన ఆకర్షణగా ఉంటాయి. అయితే ఈసారి 'డ్రాగన్' కోసం నీల్ ఆ అంచనాలకు మించి రెట్టింపు స్థాయిలో యాక్షన్ ప్లాన్ చేసినట్లు సమాచారం. కేవలం సాధారణ కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లా కాకుండా, హాలీవుడ్ స్థాయి సాంకేతిక విలువలతో విజువల్ విందుగా ఈ చిత్రాన్ని మలచడానికి చిత్ర యూనిట్ చాలా శ్రమిస్తోంది. ముఖ్యంగా సినిమాలో ప్రత్యేకంగా డిజైన్ చేసిన మూడు భారీ యాక్షన్ బ్లాక్స్ ఈ చిత్రానికి ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. ప్రతి ఫైట్ సీక్వెన్స్‌కు బలమైన భావోద్వేగ నేపథ్యం ఉండేలా ప్రశాంత్ నీల్ ఈ సన్నివేశాలను తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సినిమా ప్రారంభంలో వచ్చే జైల్ ఫైట్ గురించి ఇప్పటికే సోషల్ మీడియాలో భారీ చర్చ నడుస్తోంది. అత్యంత క్లిష్టమైన సెట్టింగుల మధ్య, భారీ హంగులతో తెరకెక్కించిన ఈ సీక్వెన్స్ ప్రేక్షకులను సీట్లలో కదలకుండా కట్టిపడేయడం ఖాయమని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఇక చిత్రంలోనే అత్యంత శక్తివంతమైన ఎపిసోడ్‌గా కాళీమాత ప్రాంగణం ఫైట్ నిలవబోతోంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్స్, ఆర్ట్ డిపార్ట్‌మెంట్ సృష్టించిన మ్యాజిక్ ఈ ఫైట్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లనున్నాయి. కాళీమాత ప్రాంగణం నేపథ్యంలో వచ్చే ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో ఎన్టీఆర్ మాస్ అండ్ రౌద్ర రూపం థియేటర్లలో ప్రేక్షకులకు పూనకాలు తెప్పించడం పక్కా. అలాగే ఈ మూడు యాక్షన్ బ్లాక్స్‌లో అత్యంత క్రూరమైన మరియు భావోద్వేగంతో కూడిన బ్లడ్ ఫైట్ ఎపిసోడ్ సినిమాకే అసలైన హైలైట్‌గా నిలవబోతున్నట్లు సమాచారం. ఇది సాధారణ పోరాటంలా కాకుండా ఒక సర్వైవల్ వార్ లా సాగుతుంది. ప్రశాంత్ నీల్ తనదైన శైలిలో రక్తపుటేరులు పారేలా, ప్రతి ఫ్రేమ్‌లోనూ ఇంటెన్సిటీ మిస్ కాకుండా దీన్ని రూపొందించారు. ఈ మూడు భారీ యాక్షన్ బ్లాక్‌లు సినిమా రన్టైమ్‌లో కీలక మలుపులుగా నిలుస్తూ, కథను పరుగులు పెట్టించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని సమాచారం. వెండితెరపై ఈ విజువల్ వండర్‌ను చూస్తున్నప్పుడు ప్రేక్షకులు మైమరచిపోవడం ఖాయమనే మాట బాక్సాఫీస్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది.






# బాక్సాఫీస్ వద్ద దసరా పోరు.. 'ది ప్యారడైజ్' బాటలో 'రణబాలి'!

సినిమా రంగంలో బాక్సాఫీస్ లెక్కలు ఎప్పుడూ మారుతాయన్న సంగతి తెలిసిందే. ఒక సినిమా సాధించిన విజయాలు లేదా రికార్డులు తదుపరి సినిమాలకు ఒక బెంచ్‌మార్క్‌గా మారుతుంటాయి. తాజాగా నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన 'ది ప్యారడైజ్' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌లను నమోదు చేసి సంచలనం సృష్టించింది. ఈ సినిమాకు ఒక వైపు నుంచి మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, కేవలం నాలుగు రోజుల్లోనే ఈ సినిమా రూ. 155 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు యూనిట్ వర్గాలు వెల్లడించాయి. ఇక నాని కెరీర్‌లో ఇటువంటి భారీ వసూళ్లు సాధించడం ఆయన స్టార్‌డమ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లినట్లు ట్రేడ్ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో అదే బాక్సాఫీస్ సెంటిమెంట్‌ను రిపీట్ చేయడానికి టాలీవుడ్ మరో భారీ చిత్రంతో సిద్ధమవుతోంది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా టాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రణబాలి'. స్వాతంత్ర్య ఉద్యమ నేపథ్యంలో, ఆ కాలంలోని కరువు పరిస్థితుల సృష్టితో పాటు ఒక సరికొత్త ఆత్మకథాత్మక లేదా మిస్టరీ అంశంతో ఈ సినిమా రూపొందుతున్నట్లు సమాచారం. దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం అత్యంత భారీ ఎత్తున విడుదలకు ముస్తాబవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్లు, డాక్యుమెంటరీ సిరీస్ వీడియోలు మరియు పోస్టర్లు ఈ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. 'ది ప్యారడైజ్' సినిమాకు ఏ విధంగానైతే బలమైన పాజిటివ్ బజ్ క్రియేట్ అయిందో, 'రణబాలి' విషయంలోనూ మేకర్స్ అదే వ్యూహంతో విజయవంతమయ్యారు. ఈ చిత్ర దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ గత చిత్రాలైన 'టాక్సీవాలా', 'శ్యామ్ సింగరాయ్' విభిన్న కథాంశాలతో ప్రేక్షకులను అలరించాయి. ఆయన నుంచి వస్తున్న మరో పీరియాడికల్ డ్రామాపై భారీ అంచనాలు ఉండటంలో ఆశ్చర్యం లేదు. మరోవైపు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంట తెరపై కనిపించనుండటం, ముఖ్యంగా వీరిద్దరి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి 'యూ/ఏ' (ఖ/ూా) సర్టిఫికెట్ లభిస్తే, ఫ్యామిలీ ఆడియన్స్ కూడా పెద్ద ఎత్తున థియేటర్లకు క్యూ కట్టే అవకాశం ఉంది. దసరా సెలవుల జోరుతో 'రణబాలి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి. ఇక త్వరలోనే విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్‌తో ప్రస్తుత హైప్ మరింత రెట్టింపు కావడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎదురుచూపులకు తెర.. 'హనుమాన్ అంశ్' తెలుగు రిలీజ్ డేట్ ఫిక్స్!




కేవలం రూ. 1.8 కోట్ల చిన్న బడ్జెట్‌తో తెరకెక్కి ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చిత్రం 'హనుమాన్ అంశ్'. ఈ సినిమాను తెలుగులో విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అనౌన్స్‌మెంట్ అయితే చేశారు కానీ ఇప్పటివరకు ఎటువంటి అప్‌డేట్ లేదు. అయితే తాజాగా ఈ సినిమా విడుదలపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని తెలుగులో అక్టోబర్ 9న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. వాస్తవానికి ఈ సినిమా తెలుగు వెర్షన్ సెప్టెంబర్ 18నే విడుదల కావాల్సి ఉంది. అయితే త్రివిక్రమ్ శ్రీనాథ్ తన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బేనర్ ద్వారా ఈ రిలీజ్ నుండి తప్పుకోవడం, హైదరాబాద్‌లో జరగాల్సిన తెలుగు టీజర్ లాంచ్ ఈవెంట్ రద్దు కావడంతో ఈ సినిమా తెలుగు విడుదల కొద్ది రోజులు వాయిదా పడింది. తాజాగా హోంబలే ఫిలింస్ రంగంలోకి దిగి తెలుగు రిలీజ్ బాధ్యతలను తీసుకుంది. విశాల్ చతుర్వేది దర్శకత్వంలో నీమ్ కరోలి బాబా జీవిత చరిత్ర ఆధారంగా ఆధ్యాత్మిక డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం, ఇప్పటికే రూ. 400 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. శోభినావ్ సత్య నేమ్ కరోలి బాబా పాత్రలో నటించిన ఈ డివైన్ డ్రామా అక్టోబర్ 9న తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది.

# మోహన్‌లాల్‌తో నటించడం ఆశీర్వాదం.. భాగ్యశ్రీ బోర్సే ఎమోషనల్ పోస్ట్ వైరల్



టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న నటి భాగ్యశ్రీ బోర్సే ఇప్పుడు మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఆపరేషన్ గంగా' సినిమాతో ఆమె మాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారు. తాజాగా మోహన్‌లాల్‌తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేసిన భాగ్యశ్రీ.. ఆయనతో కలిసి పనిచేస్తున్న అనుభవాన్ని వివరిస్తూ రాసిన మాటలు ఇప్పుడు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మోహన్‌లాల్‌తో కలిసి నటించడం తనకు ఆశీర్వాదంగా భావిస్తున్నానని భాగ్యశ్రీ పేర్కొన్నారు. షూటింగ్‌లో ప్రతి రోజూ ఆయన నుంచి ఎంతో నేర్చుకుంటున్నానని, ఆయన చూపు ద్వారా సినిమాను మరో కోణంలో చూడగలుగుతున్నానని తెలిపారు. మోహన్‌లాల్‌తో కలిసి దిగిన ఫొటోను పంచుకున్న భాగ్యశ్రీ.. ఆయనపై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. మోహన్‌లాల్‌కు సహనటిగా ఉండటం తనకు ఒక ఆశీర్వాదంలా అనిపిస్తోందని తెలిపారు.ప్రతి రోజు షూటింగ్‌లో ఆయనను చూస్తూ సినిమాను ఎలా చూడాలో నేర్చుకుంటున్నానని, ఆయనలో ఉన్న ప్రతిభ నిజంగా అద్భుతమని ప్రశంసించారు. ఒక సీనియర్ నటుడితో కలిసి పనిచేసే అవకాశం రావడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభవమని ఆమె పేర్కొన్నారు. భాగ్యశ్రీ చేసిన ఈ పోస్టు మోహన్‌లాల్ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. కొత్త నటి తన సహనటుడైన మోహన్‌లాల్ గురించి ఇంత ఆప్యాయంగా, గౌరవంగా మాట్లాడటంపై అభిమానులు స్పందిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే 'ఆపరేషన్ గంగా' సినిమాతో మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. ఈ చిత్రంలో ఆమె మోహన్‌లాల్‌తో కలిసి నటిస్తున్నారు. తెలుగులో ఇప్పటికే సినిమాలు చేసిన భాగ్యశ్రీకి ఈ చిత్రం మరో ముఖ్యమైన అవకాశం అని చెప్పొచ్చు. విష్ణు మోహన్ దర్శకత్వం వహిస్తున్న 'ఆపరేషన్ గంగా' సినిమాకు సంబంధించిన జార్జియా షెడ్యూల్ తాజాగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో మోహన్‌లాల్, భాగ్యశ్రీ బోర్సేతో పాటు బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ కూడా షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం. ఈ సినిమా 2022లో రష్యా--ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తీసుకురావడానికి భారత ప్రభుత్వం చేపట్టిన తరలింపు కార్యక్రమం నేపథ్యంలో తెరకెక్కుతోంది.ఆ సమయంలో వేలాది మంది భారతీయులు ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయారు. వారిని సురక్షితంగా భారత్‌కు తీసుకురావడానికి చేపట్టిన భారీ తరలింపు చర్యలే ఈ సినిమాకు ప్రధాన నేపథ్యంగా నిలవనున్నాయి.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512